

# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

ఆదివారం | 26 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 14




# వాడ వాడ లో మంత్రి పువ్వాడ..

**మంత్రి దృష్టికి పలు సమస్యలు..**
**వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశం..**

**ఖమ్మం, ఫిబ్రవరి 25(మనం బ్యూరో) :** వాడ వాడ పువ్వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం ఖమ్మం నగరంలోని 55వ డివిజన్ బ్యాంక్ కాలని లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ లోని ఇంటింటికి నేరుగా మంత్రి వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు వివరించిన ఆయా సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అదనపు మున్సిపల్ కమిషనర్ మల్లీశ్వరిని అదేశించారు. విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, డ్రెయిన్లు తదితర సమస్యలను ఉన్నట్లు స్థానికులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అసంపూర్తిగా ఉన్న సైడ్ కాల్వల మరమ్మతులు చేపట్టాలని, అవసరం అయ్యే చోట కొత్త సైడ్ కాల్వలకు ప్రతిపాదనలు సిద్దం చేయలని అధికారులను మంత్రి సూచించారు. బైపాస్ రోడ్ నాగభూషణం కిరాణం వద్ద గల ఇళ్ళ ప్రజలు పలు సమస్యల ను వివరించారు. వంగి ఉన్న ప్రమాదకరం గా ఉన్న స్తంభాలను తక్షణమే తొలగించాలని విద్యుత్ అధికారులను అదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపడుతున్న కల్యాణ లక్ష్మీ, షాది ముభారక్, ఆసరా పెన్షన్లు, ఇతర అనేక సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో అందాలనే ప్రజలను నేరుగా కలిసి అడిగి తెలుసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం తరువాత అంత వేగంగా ఖమ్మం దినదినాభివృద్ధి చెందుతోంది అని,



ఖమ్మం నగరంలో ప్రజలకు నిత్యావసరం అయిన వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ఏర్పాట్లు చేశామని, ఇటీవలే రూ. 180 కోట్లతో ఖమ్మం మున్నేరు పై తీగల వంతెన నిరణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, అభివృధిలో వెనుకడుగు వేయకుండా ప్రజలకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి చేయాల్సిన అభివృద్ధిపై మరింత దృష్టి పెడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట నగర్ మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్లు మోతారపు శ్రావణి, రాపర్తి శరత్, మునిసిపల్ ఇఇ క్రిష్ణ లాల్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, విద్యుత్ ఏడిఇ రమేష్, మాజి డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ, సుధాకర్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు .

# సర్వజ్ఞలుగా తీర్చిదిద్దుతున్నాం

- ప్రత్యేకమైన పాఠ్య ప్రణాళికతో ముందుకు...
- విద్యార్థుల చదువులో తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరం
- ఐఐటి ఫౌండేషన్తో పాటు లైఫ్ ఫౌండేషన్ కూడా అవసరం...
- అధ్యాపకుల మేధస్సులే విద్యార్థి లోకపు ఉషస్సులు...



**'టాక్ విత్ అట్లూరి'తో సర్వజ్ఞ, రెజొనెన్స్ విద్యాసంస్థల డైరెక్టర్ ఆర్వీ నాగేంద్రకుమార్..**

వివరాలు2లో..

# సకల సౌకర్యాలతో కార్పొరేట్కి ధీటుగా ప్రభుత్వ విద్య

- విడతల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలు ఆధునీకరణ.. నాణ్యమైన విద్య
- రూ.16.92 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పువ్వాడ







**అశ్వారావుపేట, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మన ఊరు- మనబడి -మన బస్తీ–మన బడి కార్యక్రమం మంచి ఫలితాలు అందివస్తున్నాయని, సకల సౌకర్యాలతో కార్పొరేట్ కి ధీటుగా ప్రభుత్వ విద్యాను ప్రతి పేదవాడికి అందిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లోని అచ్చుతాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.16.92 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు..అనంతరం సరస్వతి తల్లి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.అనంతరం జరిగిన సభలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలు ఆంగ్ల మాధ్యమం లో చదవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశపడతారని చెప్పారు. అలాంటి వారి కోరికను రాష్ట్ర ప్రభుత్వం పరిగణంలోకి తీసుకుని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేసి ఆయా పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన, ఉన్నత ప్రమాణాలతో విద్య ను అందించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిశ్చయించుకున్నారని అన్నారు.ఆయా పాఠశాలల్లో టాయిలెట్స్ నిర్మాణం, తాగునీటి వసతి కల్పన, అవసరమైన మరమ్మతులు, విద్యుత్తు సౌకర్యం, ఫర్నీచర్, గ్రీన్ చాక్పీస్ బోర్డుల ఏర్పాటు, ప్రహరీగోడలు, అదనపు తరగతి గదులు, డైనింగ్హాళ్ల నిర్మాణం, పెయింటింగ్, డిజిటల్ విద్యకు అవసరమైన ఏర్పాట్లు తదితర కార్యక్రమాలు చేపట్టామన్నారు.ఈ పథకం కింద తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 1,240 ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ రకాల సదుపాయాలు కల్పించడం జరిగిందని, విడతల వారీగా ఎంపిక చేసిన అన్ని పాఠశాలలో పూర్తి స్థాయి సకల సదుపాయాలు కల్పించి కార్పొరేట్ కి ధీటుగా విద్యను అందిస్తామన్నారు.మొదటి విడతలో రూ.3,497.62 కోట్లు వెచ్చించి, 9,123 స్కూళ్లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 12 అంశాలతో ప్రాతిపదికగా తీసుకుని స్కూళ్లను ఎంపిక చేశామన్నారు.రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క పాఠశాలలో పూర్తి స్థాయిలో అన్ని సౌకర్యాలతో ఉన్నత స్థాయిలో విద్యను ప్రతిఒక్కరికీ అందిస్తామన్నారు.



# Sarvagna సర్వజ్ఞులుగా తీర్చిదిద్దుతున్నాం

- ప్రత్యేకమైన పాఠ్య ప్రణాళికతో ముందుకు...
- విద్యార్థుల చదువులో తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరం
- ఐఐటి ఫౌండేషన్తో పాటు లైఫ్ ఫౌండేషన్ కూడా అవసరం...
- అధ్యాపకుల మేధస్సులే విద్యార్థి లోకపు ఉషస్సులు...

## టాక్ విత్ అట్లూరితో సర్వజ్ఞ, రెజొనెన్స్ విద్యాసంస్థల డైరెక్టర్ ఆర్వి నాగేంద్రకుమార్..

**ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** ఐఐటి ఫౌండేషన్తో పాటు లైఫ్ ఫౌండేషన్కూ ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక పాఠ్య ప్రణాళికతో ముందుకు పోతూ విద్యార్థులను సర్వజ్ఞులుగా తీర్చిదిద్దుతున్నామని సర్వజ్ఞ, రెజొనెన్స్ విద్యాసంస్థల డైరెక్టర్ ఆర్వి నాగేంద్రకుమార్ తెలిపారు. 'టాక్ విత్ అట్లూరి' కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రత్యేకమైన ఇంటర్వ్యూ ఇచ్చారు. విద్యారంగ పరిస్థితులు, అటు విద్యాసంస్థల్లోనూ, ఇటు తల్లిదండ్రుల్లోనూ రావాల్సిన మార్పులు..తదితర అంశాలపై తన అభిప్రాయాలను వెలిబుచ్చారు.

**అట్లూరి: కరోనా సమయం నుండి ఇప్పటి వరకు విద్యారంగంలోని పరిస్థితులకు తేడా ఏమిటి?**

**నాగేంద్రకుమార్:** కరోనా అనేది విద్యారంగాన్ని చాలా ప్రభావితం చేసింది. కరోనా పరిస్థితుల్లో విద్యార్థుల మనసత్వం, ఆలోచన ధోరణిలో చాలా మార్పులు వచ్చాయి. ఎందుకంటే కరోనా సమయంలో విద్యార్థులందరూ ఇంటి వద్దనే ఉండడం వల్ల ఎక్కువ కాలం కేవలం తల్లిదండ్రులతోటే గడపడం వల్ల వాళ్లలో స్కూల్కి రావడం మూలంగా సహజంగా వచ్చే అనేక స్కిల్స్ మరుగునపడిపోయాయి. ముఖ్యంగా సోషల్ బిహేవియర్. చుట్టూ ఉన్న నలుగురితో ఎల కలవాలి, ఎటువంటి వ్యక్తులతో ఎలా మెలగాలనే అంశాలు నేర్చుకోవడం పూర్తిగా మానేశారు. మొండివారుగా, పెంకిపిల్లలుగా తయారయ్యారు. తల్లిదండ్రులకు ఎదురు తిరిగే పరిస్థితి నెలకొంది. దీనిని సరిదిద్దేకంటే ఎక్కువ మంది తల్లిదండ్రులు పిల్లలతో రాజీ పడిపోతున్నారు. ఇది ప్రమాదకరమైంది. విద్యార్థుల్లో మార్పులను తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్తున్నాం. వారిలో మార్పు రావడానికి కృషి చేస్తున్నాం.

**అట్లూరి: ఒకే సమయంలో అటు హైస్కూల్ను, ఇటు కళాశాలను నిర్వహిస్తున్నారు. రెండింటికి తేడా ఏం గమనించారు..?**

**నాగేంద్ర కుమార్:** కళాశాలలో వేర్వేరు పరిస్థితులు ఉన్నాయి. కరోనా సమయం నుండి మారాయి. ప్రాథమిక స్థాయి పిల్లల్లో మొండితనం, పెంకితనం పెరిగింది. కళాశాల స్థాయి పిల్లలు వీడియో గేమ్స్కు అలవాటు పడడం, పుస్తక పఠనానికి దూరంగా ఉండడం జరుగుతోంది. వీడియో గేమ్స్ ఆడడం వల్ల శారీరకంగా, మానసికంగా అలసిపోతున్నారు. కోపం, చికాకు పెరిగిపోతుంది. తలనొప్పి, కళ్లు మంటలు వస్తాయి. విసుగు, కోప్పడడం తదితర లక్షణాలకు గురవుతున్నారు. మొబైల్ సిండ్రోమ్ అనే వ్యాధికి గురవుతున్నారు. మొబైల్ ఫోన్ వాడకాన్ని అటు స్కూల్, ఇటు కళాశాల విద్యార్థుల్లో తగ్గించడం ప్రథమ కర్తవ్యం. సెల్ ఫోన్ వల్ల అవసరమైన వాటిలో ఉండాల్సిన దాని కంటే తక్కువ అవగాహన వచ్చింది. అనవసరమైన వాటిలో ఎక్కువ అవగాహన పెరిగింది. దీని వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పిల్లల ప్రవర్తనలో తేడాలొచ్చాయి. ఇది విద్యార్థులకు, అటు తల్లిదండ్రులకు ఈ పరిస్థితులు వివరిస్తున్నాం.

**అట్లూరి : పిల్లల ప్రవర్తనలో వచ్చిన మార్పులు సరిదిద్దేందుకు చేస్తున్న కృషి?**

**నాగేంద్రకుమార్:** కౌన్సిలింగ్ ఇస్తున్నాము. రోజులో ఎక్కువ సమయం పిల్లలు పాఠశాల, కళాశాలలోనే గడుపుతున్నారు. కావున విద్యార్థుల్లో విలువలు పెరిగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలన్నీ విద్యాసంస్థలు తీసుకోవాలి. చదువుతో పాటు కొన్ని విలువలు నేర్పాలి. దీనిని మేం చేస్తున్నాం. నిష్ణాతులైన వారితో కౌన్సిలింగ్ ఇప్పిస్తున్నాం. కరిక్యులమ్ డెవలప్ చేసి చదువుతో పాటు ఐఐటి ఫౌండేషనే కాదు జీవిత ఫౌండేషన్ కూడా అవసరమని చెబుతున్నాం. జీవిత సంతోషంగా ఉండాలంటే పునాది గట్టిగా ఉండాలి. పునాది గట్టిగా ఉండాలంటే ఏమేమి కలపాలి, ఎట్లా ఉండాలి, ఎప్పుడెట్లా ఉండాలి, ఎక్కడ ఎట్లా ఉండాలి, ఎవరితో ఎంతమేరకు ఉండాలి...వీటన్నింటిపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం. కొంతమేర విద్యార్థుల్లో మార్పు గమనించాం. అందుకే విద్యార్థులకు కౌన్సిలింగ్ అవసరం.

**అట్లూరి: రసాయన శాస్త్రం అధ్యాపకుడి జీవితం ప్రారంభించారు. తర్వాత కళాశాల, అటు తర్వాత పాఠశాలకు వచ్చారు. ఈ మూడు దశల్లో గమనించిన మార్పులు..?**

**నాగేంద్రకుమార్:** వ్యవస్థల్లాగానే విద్యారంగం కూడా కవ్వర్షియల్గా మారిపోయింది. మంచి ఉద్యోగం, ఆర్థికంగా ఎదగడానికి మాత్రమే పిల్లలను చదివిస్తున్నామనే దృక్పథం తల్లిదండ్రుల్లో వచ్చింది. వ్యాపార దృక్పథం అటు విద్యాసంస్థల్లో, అటు తల్లిదండ్రుల్లోనూ పెరిగిపోయింది. తాత్కాలిక ప్రయోజనం ఆలోస్తున్నారు. శాశ్వత ప్రయోజనం గురించి విద్యార్థులు గానీ, అటు తల్లిదండ్రులు గాని ఆలోచించడం లేదు. వీరు ఏదైతే కోరుకుంటున్నారో దానిని ఇవ్వడానికి విద్యాసంస్థలు ఆలోచిస్తున్నాయి. ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి విద్యార్థులకు ఏమి ఇవ్వాలో అనే విషయాన్ని ఆలోచించే అవసరం తల్లి దండ్రులు విద్యాసంస్థలకు ఇవ్వడం లేదు. గతంలో చదువుతో పాటు విలువలు గురించి చెప్పేవారు. ఇప్పుడా అవకాశం ఉండడం లేదు.

**అట్లూరి: ప్రత్యేకమైన పాఠ్య ప్రణాళిక రూపొందించి ముందుకు పోతున్నారు. దీనికి గల కారణాలు, ప్రయోజనాలు ఏమిటి?**

**నాగేంద్ర కుమార్:** ఐఐటి ఫౌండేషన్, ఒలంపియాడ్ ఫౌండేషన్ జీవితం అనుకునే పరిస్థితులు చాలా పాఠశాలల్లో ఉన్నాయి. మేం మాత్రం అసలు ఫౌండేషన్ అనేది చదువుకు కాదు జీవితానికి ముందు అవసరమని అంటున్నాం. ఐఐటి ఫౌండేషన్ పేరుతో ఇంటర్ సిలబస్ను 6, 7, 8వ తరగతి విద్యార్థులకు చెబుతున్నారు. సోషల్ స్టడీస్, స్టేట్ సిలబస్ను చెప్పడం లేదు. సోషల్ అవసరం. మనిషి ప్రవర్తనను సోషల్ వికసింప చేస్తుందని నమ్ము తున్నాం. లాంగ్వేజీ సబ్జెక్టులు మమ అనిపిస్తున్నారు. సైన్స్ సబ్జెక్టులు అవసరమనే భ్రమలో చాలా విద్యాసంస్థలు ఉన్నాయి. సైన్స్తో పాటు మనిషి జీవితాన్ని శాసించేవి ఆరట్స్ సబ్జెక్టు కూడా. ఎకనామిక్స్ తెలియాలి. తెలుగు సాహిత్యంపై అవగాహన ఉండాలి. సోషల్ తెలియాలి. ఔరంగజేబు ఎన్నిసార్లు దండయాత్ర చేశాడో తెలియాలి. జీవితంలో గెలుపోటములు ఉంటాయనే విషయం విద్యార్థులకు తెలుస్తాయి. ఇప్పుడు గెలుపును అస్వాదించినంతగా ఓటమిని అస్వాదించడం లేదు. అందుకే విజయం సాధిస్తే తమ గొప్పగా, ఓటమి పాలైతే విద్యాసంస్థల తప్పుగా తల్లిదండ్రులు చెబుతున్న పరిస్థితులు ఉన్నాయి. అందుకే మేం ప్రత్యేకమైన పాఠ్య ప్రణాళికతో ముందుకు పోతున్నాం.




**అట్లూరి: నిపుణులైన ఉపాధ్యాయుల కొరత బాగా ఉందని విద్యాసంస్థలు చెబుతున్నాయి. ఈ కొరతను ఎలా అధిగమిస్తున్నారు..?**

**నాగేంద్రకుమార్:** నిపుణులైన ఉపాధ్యాయుల కొరత చాలా ఉంది. రాబోవు రోజుల్లో ఇంకా పెరుగుతుంది. ఇంటర్ తర్వాత ఇంజనీరింగ్కు వెళ్తున్నారు. అటు వెళ్లలేని వారు డిగ్రీకి వెళ్తున్నారు. వీరిలో కొంతమందే పీజికి వెళ్తున్నారు. వీరే కదా ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చేది. ఇప్పుడు తెలుగు,ఇంగ్లీషు, సోషల్ టీచర్స్కి డిమాండ్ ఉంది. బయట ప్రపంచంలో ఈజీమనీ ప్రొఫెషనల్స్ ఎక్కువగా ఉన్నాయి. అంతా అటు వైపు వెళ్తున్నారు. దీని వల్ల ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చే వారు తక్కువ. దీంతో పాటు విద్యార్థులతో మమేకమై చెప్పాలనే ఆరాటం, ఆలోచన ఉన్న వారు ఉపాధ్యాయ వృత్తిలోకి రావడం లేదు. దీని వల్ల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మధ్య గ్యాప్ వస్తోంది. అధ్యాపకుడు క్వాలిటీగా ఉంటే విద్యార్థి క్వాలిటీగా తయారవుతాడు. రానురాను క్వాలిటీ ఉపాధ్యాయులు వచ్చే పరిస్థితులు సన్నగిల్లుతున్నాయి. రకరకకాల కారణాల వల్ల గతంలో ఉన్న ఇన్వాల్వ్మెంట్ ఇప్పుడు తగ్గిపోయింది. దీని వల్ల విద్యార్థి నేర్చుకోవడానికి కష్టపడుతున్నాడు. లెర్నింగ్లో మల్టీసెన్స్ విధానం వచ్చింది. రీడింగ్ వేరు, లెర్నింగ్ వేరు. వల్లెవేయడం, రాయడం వల్ల ఎక్కువ కాలం గుర్తుంటుంది.

**అట్లూరి: ప్రస్తుత విద్యారంగంలో ఎలాంటి మార్పును కోరుకుంటున్నారు..?**

**నాగేంద్రకుమార్:** వ్యవస్థలో విలువలు లేకుండా విద్యార్థులు డెవలప్ అయితే మొత్తం సమాజాన్నే ప్రభావితం చేస్తుంది. పరిపూర్ణమైన వ్యక్తిత్వాన్ని, జీవన శైలిని రూపుదిద్దుకోవడానికి బీజం విద్యాసంస్థలోనే పడాల్సిన అవసరముంది. దీని కోసం వ్యాపారంగా కాకుండా సామాజిక బాధ్యతగా చూడాలి. ఇందుకు విద్యాసంస్థల్లోనూ, అటు తల్లిదండ్రుల్లోనూ మార్పు రావాలి. ముఖ్యమైన బాధ్యతగా గుర్తించి పిల్లల చదువులో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి. అందుకు విలువైన సమయం వెచ్చించాలి. అప్పుడే మార్పు వస్తుంది.

**అట్లూరి: మీ విద్యాసంస్థల ప్రత్యేకతలేంటి...?**

**నాగేంద్రకుమార్:** సర్వజ్ఞ, రెజొనెన్స్ విద్యాసంస్థలు రెండు విషయాల్ని నమ్ముతున్నాయి. ఒకటి అధ్యాపకుల మేధస్సులే విద్యార్థి లోకపు ఉషస్సులు. అధ్యాపకుడు ఎంత నేర్చుకుంటే విద్యార్థికి అంత బాగా, సులువుగా నేర్పగలడు. అందుకే అధ్యాపకులకు శిక్షణ ఇస్తున్నాం. వర్క్షాపులు నిర్వహిస్తున్నాం. ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తున్నాం. రెండోది...సర్వజ్ఞలో పరిమిత సంఖ్యలో విద్యార్థులను చేర్చుకుంటూ ఐఐటి ఫౌండేషన్తో పాటు లైఫ్ ఫౌండేషన్ ముఖ్యంగా ఐక్యూ, ఇక్యూ, ఎస్క్యూ, హెచ్క్యూకు ప్రాధాన్యతనిస్తున్నాం. ఐక్యూ అంటే ఇంటిలిజెన్స్ కోసెంట్. తెలివిగా ఉన్న వారే సక్సెస్ అవుతారు. ఇప్పుడు ఇక్యూ. ఎమోషనల్ కోసెంట్. తెలివి ఉండడం వేరు. తెలివిగా ఉండడం వేరు. చాలా మందికి తెలివి ఉంటుంది కానీ తెలివిగా ఉండడం రాదు. భావోద్వేగాల నియంత్రణ ఉండాలి. ఎప్పుడు, ఎక్కడ కోపంగా ఉండాలి, ఎప్పుడు, ఎక్కడ తెలివిగా ఉండాలన్నది నేర్పుతున్నాం. ఎస్క్యూ అంటే సోషల్ కోసెంట్. నలుగురితో కలవడం తక్కువైపోతోంది. సమాజంలో నలుగురితో ఎలా కలవాలి. రకరకాల మనస్తత్వాలతో ఎలా కలిసి ఉండాలనేది నేర్పుతున్నాం. హెచ్క్యూ అంటూ హెల్త్ కోసెంట్. ఆరోగ్యం మీద దృష్టిపెడుతున్నాం. జంక్ ఫుడ్స్ కాకుండా మంచి ఫుడ్ మీద ఆలోచన పెరిగేలా అవగాహన కల్పిస్తున్నాం. అందుకు రకరకాల టిప్స్ ప్లే చేస్తూ ప్రాధాన్యత చెబుతున్నాం. భవిష్యత్లో మా పిల్లలు మంచి హెల్త్, బిహేవియర్ అలవాట్లుతో, మంచి వర్కింగ్ స్కిల్క్తో ఉండాలన్నది మా ఆకాంక్ష. వీటితో పాటు ఐఐటి ఫౌండేషన్ ఉంటుంది. విద్యార్థులను సర్వజ్ఞులుగా తీర్చిదిద్దడానికి మా వంతు ప్రయత్నం చేస్తున్నాం.



# స్తంభాద్రిలో.. సాహిత్య సందడి

- వెల్లివిరుస్తున్న బాలసాహిత్యం
- ఒకే నెలలో మూడు బాలల కథల పుస్తకాలు ఆవిష్కరణ
- సాహిత్య సభలతో కవుల్లో మనోవికాసం
- తెలుగు రాష్ట్రాల చూపు... ఖమ్మం గుమ్మం వైపు



**ఖమ్మం కల్చరల్, ఫిబ్రవరి 25(మనం న్యూస్) :** స్తంభాద్రిలో సాహిత్యం సందడి చేస్తోంది. వరుస సాహిత్య సభలతో కవుల్లో మనోవికాసానికి దోహదం చేస్తోంది. అటు పెద్దల పుస్తకాలు...ఇటు బాలల పుస్తకాల ఆవిష్కరణలు. ఇప్పుడు ఖమ్మం గుమ్మం వైపు రెండు తెలుగు రాష్ట్రాల చూస్తున్నాయి. సాహిత్య సభలు, పుస్తకాల ఆవిష్కరణ సభలు, సదస్సులు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఖమ్మంలో సాహిత్యం వెల్లివిరుస్తోంది. ముఖ్యంగా బాలల కలం నుండి జాలు వారిన కథలు, కవితల పుస్తకాలు ఆవిష్కరణ గావించబడడం ఇక్కడి ప్రత్యేకతను చాటి చెబుతోంది.

ఖమ్మం పేరు చెబుతేనే...ఉద్యమం గుర్తొస్తుంది. ఆ ఉద్యమానికి బాసటగా నిలిచే సాహిత్యం పలుకరిస్తుంది. సాహిత్యాన్ని ఔపాసన పట్టిన ఎందరో కవుల రాతలు మదిలో మెదులుతుంటాయి. నాడు చందాల కేశవదాసు, దాశరధి సోదరులు, హీరాలాల్ మోరియా, షోయబుల్లాఖాన్...ఇలా చెప్పుకుంటూ పోతే ఎందరో కవులు సాహిత్యాన్ని ఉరకలెత్తించారు. ఆనాటి నుండి నేటి వరకు సాహిత్యాన్ని పరుగులు పెట్టిస్తున్న ఎందరో కవులకు పుట్టినిల్లుగా ఖమ్మం గుమ్మం నిలిచి రెండు తెలుగు రాష్ట్రాలకు ఆదర్శప్రాయమైంది.

**వెల్లివిరుస్తున్న బాలసాహిత్యం...**

ఖమ్మం జిల్లాలో బాల సాహిత్యం వెల్లివిరుస్తోంది. పిల్లల కోసం ఉపాధ్యాయులు రచనలు గావిస్తున్నారు. పిల్లల కోసం పిల్లలే రచనలు చేస్తున్నారు. ఈ రెండు వాతావరణాలు ఇప్పుడు ఖమ్మంలో ఎక్కడా చూసినా కనిపిస్తున్నాయి. బాలసాహిత్యానికి ప్రముఖ కవి, గజల్ గాయకుడు కన్నెగంటి వెంకటయ్య, రౌతు రవి ఆద్యులు. వీరి బాటలో వురిమళ్ల సునంద, సయ్యద్ షఫీ, కొమ్మవరపు కృష్ణయ్య, వేము రాములు, పోతగాని సత్యనారాయణ, ఎడవెల్లి శైలజ, కోండ్రు బ్రహ్మం..ఇలా చెప్పుకుంటూ పోతే అనేక మంది బాలల కోసం రచనలు చేశారు. పిల్లలతో రచనలు చేయించారు. బాలసాహిత్యాన్ని ప్రోత్సహించేందుకు అక్షరాల సాహిత్య సంస్థ ఎనలేని కృషి చేస్తోంది. తెలంగాణ సాహిత్య అకాడమి సహకారంతో ఖమ్మంలో విద్యార్థులకు కవిత, కథా రచనపై అక్షరాలతోవ వర్క్‌షాపు నిర్వహించింది. సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్ ఆర్‌వి నాగేందర్ కుమార్ సహకారంతో ఆ పాఠశాలలో ఐదు రోజుల పాటు విద్యార్థులకు కవిత, కథ, పాట రచనపై వర్క్‌షాపు నిర్వహించడం, పిల్లలతో రాయించడం, వారికి బహుమతులు అందించడం చేసి బాల సాహిత్యాభివృద్ధికి అక్షరాల తోవ ఎనలేని సేవ చేసింది. ఆ తోవ అనేక సంస్థలు నడుస్తూ బాల సాహిత్యాన్ని ఉరుకులు పెట్టిస్తున్నారు. ప్రముఖ ఉపాధ్యాయురాలు, రచయిత్రి వురిమళ్ల సునంద స్థాపించిన వురిమళ్ల ఫౌండేషన్ ప్రతి ఏటా బాలల దినోత్సవం సందర్భంగా కవితల, కథల పోటీలు నిర్వహిస్తూ బహుమతులు అందజేయడమే కాదు పిల్లల రచనల్ని పుస్తకంగా తీసుకొస్తూ బాలసాహిత్యాభివృద్ధికి పాటు పడుతున్నారు. స్వతహాగా వురిమళ్ల సునంద తను పని చేస్తున్న పాఠశాల విద్యార్థులతో రచనలు చేయిస్తూ పుస్తకాలు అచ్చు వేయించేవారు. బాలల కోసం ఆమె ఎన్నో రచనలు గావించారు.

**విరివిగా సాహిత్య సభలు**

ఖమ్మంలో బాల సాహిత్యంతో పాటు వర్ధమాన కవుల పుస్తకాలూ ఆవిష్కరణ సభలూ విరివిగా జరుగుతున్నాయి. ఆదివారం వచ్చిందంటే చాలు... కవులంతా సాయంత్రం ఒక చోటకు చేరేలా సాహితీ సంస్థలు పలు కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నాయి. ఇటీవల కాలంలో జాషువా సాహిత్య వేదిక ఆధ్వర్యంలో వరుసగా సాహిత్య సభలు జరుగుతున్నాయి. అమరజీవి పాలడగు నాగయ్య సమగ్ర సాహిత్యం పుస్తకాన్ని ఆవిష్కరింపచేసి నేటి తరానికి నాగయ్య జీవితాన్ని, సాహిత్యాన్ని పరిచయం చేయడం అభినందించదగ్గ విషయం. విజయ వాడకు చెందిన కవి అనిల్ డ్యానీ పుస్తకాన్ని ఖమ్మంలో ఆవిష్కరించారు. అంతకుముందు అలిశెట్టి ప్రభాకర్ జయంతి సందర్భంగా సెమినార్ నిర్వహించి ఆయన సాహిత్యాన్ని నేటి తరానికి పరిచయం చేశారు. మొత్తంగా ఖమ్మం గుమ్మంలో సాహిత్యం నలువైపులా పరుగులు పెడుతోంది. బాల సాహిత్యం విరివిగా వికసిస్తూ రెండు తెలుగు రాష్ట్రాలకు సువాసనలు వెదజల్లుతోంది.

**ఒకే నెలలో మూడు బాలల పుస్తకాలు ఆవిష్కరణ**

ఫిబ్రవరి నెలలో మూడు బాలల పుస్తకాలు ఆవిష్కరించబడ్డాయి. ఈ నెల 14న బోనకల్ మండలం చిరునోముల హైస్కూల్ విద్యార్థుల కలం నుండి జాలువారిన కథల పుస్తకాన్ని డిఇఓ సోమశేఖర్‌శర్మ, ఎంఇఓ ఇందిరాజ్యోతి, హెచ్ఎం ఖాదర్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఆ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రముఖ కవి, రచయిత, సైన్స్ ఉద్యమ నాయకుడు పొత్తూరి సీతారామారావు సంపాదకత్వంలో కథల పుస్తకం వెలువడింది.

ఈ నెల 20న ప్రముఖ కవి, బాలసాహితీవేత్త కొమ్మవరపు కృష్ణయ్య సంపాదకత్వంలో వెలువడిన 'కడివెడు పూలు', 'కథల తోట' జల్లేపల్లి పిల్లల కథలు పుస్తకం ఆవిష్కరణ జరిగింది. డిఇఓ సోమశేఖరశర్మ, ప్రముఖ కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. పాఠశాలలో పిల్లల మధ్య పండుగ వాతావరణంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల దాకా పుస్తకాల ఆవిష్కరణ సభ జరగడం విశేషం.

సాహిత్యంలో ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టడంలో తెలుగు ఉపాధ్యాయులు, బాలసాహితీవేత్త సయ్యద్ షఫీ ముందుంటారు... ఆయన విద్యార్థుల కోసం రాసినా...విద్యార్థులతో రాయించినా విభిన్నమైన తరహాలో సాహిత్యం సరికొత్తగా మనముందు దర్శనమిస్తుంది..ముఖ్యంగా తన ప్రతి పుస్తకం, టైటిల్, ముఖచిత్రం, ఆవిష్కరణ ఇలా ప్రతి విషయంలో ఇన్నోవేటివ్ గా ఆలోచించి ఆచరణలో పెడతారు...బడి పిల్లలు – భలే కథలు (నాగులవంచ. బడి పిల్లలు రాసిన కథలు), బాలల కథలు జిందాబాద్ ( రిక్కా బజార్ పాఠశాల విద్యార్థులు రాసిన కథలు ), సోపతిగాళ్ల స్వగతాలు (రిక్కా బజార్ పాఠశాల విద్యార్థులు రాసిన స్వగతాలు) ఇదే తరహాలో వెలువడ్డాయి. కథలండోయ్.... కథలు (స్వీయ రచన) ఎలనీరు (కవితలు స్వీయరచన) గగనంలో గాలిపటం (కథలు స్వీయ రచన) ...ఇలా ప్రతి పుస్తకం విభిన్నమైనదే... షఫీ అటు ఉపాధ్యాయ వృత్తిలోనూ, ఇటు బాలసాహితి వేత్తగా అందరిచేత మన్ననలు అందుకుంటూ ముందుకు సాగుతున్నారు... సాహిత్య సేవ చేయడానికి అమితమైన ఇష్టాన్ని కనబరిచే షఫీ అన్ని సాహితీసంస్థల కార్యక్రమాలు విజయవంతం చేయడంలో ముందుంటారు. తను పని చేసే పాఠశాల పిల్లలతోనే కాకుండా జిల్లాలోని పలు పాఠశాల విద్యార్థుల రచనలు పుస్తక రూపంగా రావడానికి పూనుకుని విశేష కృషి జరిపారు. అందులో భాగంగా ఆయన సంపాదకత్వంలో వెలువడనున్న 'ఖమ్మం జిల్లా కథల పల్లకి (జిల్లాలోని బాల రచయితలు రాసిన కథలు), సుగంధి (జిల్లాలోని బాలకవులు రాసిన కవితలు) పుస్తకాలు ఈ నెల 26న ఆదివారం ఖమ్మంలోని స్వర్ణభారతి కళ్యాణమండపంలో ఆవిష్కరణకు నోచుకోనున్నాయి.



చిరునోముల హైస్కూల్‌లో విద్యార్థుల కథల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం




పాలడగు నాగయ్య సమగ్ర సాహిత్యం పుస్తకావిష్కరణ దృశ్యం



జల్లేపల్లి హైస్కూల్‌లో బాలల కథల, కవితల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం




నేడు ఆవిష్కరణ కానున్న పుస్తకాలివే...

# వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం అలవడుతుంది

**– ఖమ్మం ఏఎస్పీ ఎ. సుభాష్ చంద్రబోస్**
**– ఆకట్టుకున్న శ్రీచైతన్య పాఠశాలల వైజ్ఞానిక ప్రదర్శన**





**ఖమ్మం, ఫిబ్రవరి 25 (మనం బ్యూరో) :** వైజ్ఞానిక ప్రదర్శనలు చేపట్టడం ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడంతోపాటు శాస్త్రీయ ధృక్పదం అలవడుతుందని ఖమ్మం ఏఎస్పీ ఎ. సుభాష్‌చంద్రబోస్ అన్నారు. శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు చేపట్టిన వైజ్ఞానిక ప్రదర్శన(సైన్స్ ఎక్స్‌పో)ను ఆయన శనివారం ఆర్‌ఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో శాస్త్ర, సాంకేతిక రంగాలలో విద్యార్థులు రాణించాలన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యాన్ని బహిర్గతం చేసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయోగపడతాయన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన 75 వైజ్ఞానిక నమూనాలను ఆయన తిలకించారు. ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్లాంట్, న్యూక్లియర్ పవర్ ప్లాంట్, వాటి ద్వారా విద్యుత్ ప్రసారము, మోర్స్‌కోడ్, హైడ్రాలిక్ గ్రానైట్ ఫ్యాక్టరి, హైడ్రాలిక్ పవర్ స్ప్రేయర్ ప్రదర్శనతోపాటు నాసా స్పేస్‌షటిల్ తయారు చేసిన విద్యార్థులను ఆయన అభినందించారు. శ్రీచైతన్య విద్యాసంస్థల ద్వారా విద్యార్థులను విద్యతోపాటు సాంకేతిక రంగాలలో అభివృద్ది చెందే విధంగా తీర్చిదిద్దుతున్న యాజమాన్యాన్ని ఆయన ప్రశంసించారు. అనంతరం శ్రీచైతన్య తెలంగాణ విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శన భావితరాలకు ఉపయోగపడేలా, నూతన విషయాలపట్ల అవగాహన కలిగి ఉండే విధంగా ఉందన్నారు. తరిగిపోతున్న ఇంధన






వనరులకు ప్రత్యామ్నాయంగా రూపొందించిన నమూనాలతోపాటు విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను వారు తిలకించారు. ఈ కార్యక్రమంలో డి.జీ.యం. చేతన్ మాధుర్, పాఠశాల ప్రిన్సిపాల్స్ టిఎల్‌ఎన్.శర్మ, మురళి మోహన్, నీరజ, శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్స్ రామకృష్ణా రెడ్డి, సురేష్, డీన్స్ కె.వి.అర్, విష్ణు, పృధ్వీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి విద్యార్థులు మంచి గ్రేడ్‌తో పాస్ కావాలి : హెచ్‌ఎం



**దమ్మపేట, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దమ్మపేట నందు శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తల్లిదండ్రులు విద్యార్థులు విద్యతో పాటు విలువలతో కూడిన సత్ప్రవర్తన కలిగిన జీవితాన్ని పొందే విధంగా కృషి చేయాలని పదవ తరగతి విద్యార్థులందరూ మంచి గ్రేడ్ తో అందరూ పాస్ అవ్వాలని ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తానలి కోరారు. ఈ సమావేశంలో ఎస్ఎంసి చైర్మన్ పాకనాటి శ్రీను, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, ఎంఈఓ కే లక్ష్మి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ వేధింపులకు పాల్పడ్డ సీనియర్లను కఠినంగా శిక్షించాలి



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** ర్యాగింగ్ వేధింపులకు పాల్పడ్డ సీనియర్లను కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పీడీఎస్‌యూ ) పాలేరు డివిజన్ కార్యదర్శి మాగి రాకేష్ తెలిపారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ కాకతీయ మెడికల్ కళాశాలలో పీజీ మొదటి సంవత్సరం విద్యార్థిని డాక్టర్ ప్రీతి పై ర్యాగింగ్ చేసి మానసికంగా వేధించిన సీనియర్ విద్యార్థినిపై ర్యాగింగ్ నిరోధిత చట్టపకారం అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి సీనియర్లు విద్యార్థిని చిత్రం పాల్పడుతుంటే అది భరించలేక తీవ్ర ఒత్తిడితో మనస్థాపనకి విద్యార్థి ఆత్మహత్య ప్రయత్నం చేసి నేడు కొనఊపిరితో నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతూ ఇలాంటి చర్యలకు పదే పదే బాధపడుతున్న క్ర మంలో ప్రిన్సిపల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసి కఠిన చర్యలు తీసుకోకుండా కేవలం కౌన్సిలింగ్ తో సరిపెట్టడం సీనియర్ విద్యార్థి మళ్ళీ అదే పనిగా వేధిస్తు ర్యాగింగ్ చట్టంపై అవగాహన కల్పించకుండా చరించకుండా నిర్లక్ష్యం గురించి ప్రిన్సిపాల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కూసుమంచి పిడిఎస్యు మండల కమిటీ డిమాండ్ చేస్తుంది రాష్ట్రంలో వరసగా ర్యాగింగ్ ఘటనలు పెరిగిపోతున్నాయి ర్యాగింగ్ భూతాన్ని ఎదుర్కొనేందుకు కఠిన చట్టాలు అమలు చేయాలని విద్యాసంస్థలు విద్యార్థి సంఘాలు కలుపుకొని అవగాహన సదస్సు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్ ను వీధిలోనుండి తొలగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులుగా జోగేశ్వరరావు



**దమ్మపేట, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామానికి చెందిన సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావును జిల్లా రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులుగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా రావు జోగేశ్వరరావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష పదవి నియమించిన పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే పదవికి శక్తివంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే జోగి బాబుకి పదవి రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## 27, 28తేదీల్లో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహాసభలు

**– పెరిగిన జనాభా దామాషా ప్రకారం ఎస్సీల రిజర్వేషన్లు 20శాతం పెంచాలి**
**– ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్లను అమలు చేయాలి**
**– మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు యాతాకుల భాస్కర్ మాదిగ**



**ఖమ్మం, ఫిబ్రవరి 25 (మనం బ్యూరో) :** ఈనెల 27, 28న ఖమ్మం ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగే మాదిగ హక్కుల దండోరా మూడవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు యాతాకుల భాస్కర్ మాదిగ, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగలు పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆట–పాటలు, పోరాటాలు ఆత్మబలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి. పెరిగిన జనాభా దామాషా ప్రకారం ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్ పెంచాలి ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లను అమలు చేయాలి లిడ్ క్యాప్ భూములను సంరక్షించి లెదర్ పార్కులు అభివృద్ధి చేసి యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ను ప్రవేశపెట్టడమే కానీ అమలులో మాత్రం అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. హక్కుల సాధన కోసం ఈనెల 27, 28న జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు ఎస్సీ ఎస్టీలు బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ, ఉమ్మడి ఖమ్మం జిల్లా యువసేన అధ్యక్షులు గొల్లపల్లి నరేష్ కుమార్ మాదిగ, వైరా నియోజకవర్గ ఇంచార్జి సగ్గుర్తి కోటేశ్వరావు మాదిగ, ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జి కనకపుడి వీరస్వామి మాదిగ పాల్గొన్నారు.

## మైనార్టీ కమిషన్ చైర్మన్‌ను నియమించాలి

**–మైనార్టీ జిల్లా అధ్యక్షులు యండి. యాకూబ్ పాషా**

**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 25 (మనం ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ నూతన పాలక మండలిని నియమించాలని భద్రాద్రి కొత్త గూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షులు యండి. యాకూబ్ పాషా శనివారం నాడు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.గతంలో నియమించబడిన మైనార్టీ కమిషన్ పదవీకాలం ముగిసి 2 యేండ్లు గడచిన నేటివరకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలక మండలి నియామకం చేపట్టలేదని అన్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీ వర్గాలకు చెందిన అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోవట్లేదని, దీని కారణంగా తమ సమస్యలు ఎవరికి ఫిర్యాదు చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో మైనార్టీలు వున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున వెంటనే ప్రభుత్వం, మైనార్టీ కమిషన్ చైర్మన్ తో పాటు, పాలక మండలి సభ్యుల నియామకం వెంటనే చేపట్టాలని యాకూబ్ పాషా సూచించారు.

# కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు ఒకేసారి రూ. 220 కోట్లు మంజూరు చేయించా

- మాటలు చెప్పడం కాదు చేతలలో చేసి చూపిస్తున్నా
- గాలిలో ఎమ్మెల్యే అయిన వాడిని కాను
- ప్రజల మద్దతుతో వార్డు స్థాయి నుండి ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎదిగిన వాడిని
- కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు





**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 25 (మనం ప్రతినిధి)** : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సహాయ సహకారాలతో కొత్తగూడెం పాల్వంచ మున్సిపాలిటీలకు ఏకకాలంలో 220 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించాను అని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం కొత్తగూడెం మున్సిపాలిటీలోని 6, 27 వార్డులలో అభివృద్ధి పనులు ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ, తాను మాటలు చెప్పి పబ్బం గడిపే వాడిని కాదని చేతలలో అభివృద్ధిని చేసి చూపిస్తున్నానని ప్రత్యర్థులకు సవాల్ విసిరారు. తాను గాలిలో ఎమ్మెల్యే అయిన వాడిని కాదని దశాబ్దాలుగా ప్రజల మద్దతుతో వార్డు మెంబర్ నుండి మంత్రిగా పనిచేశానని ఎమ్మెల్యే వనమా తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గ



అభివృద్ధిలో, ఏ పల్లెకు వెళ్లినా, ఏ వార్డుకు వెళ్లినా వనమా మార్కు కనపడు తుందని వనమా తెలిపారు. వనమా అంటేనే అభివృద్ధికి చిరునామా అని ప్రజల ఆశీస్సులు ఉన్నంత వరకు ప్రజాసేవలోనే ఉంటానని, కొత్తగూడెం తన జన్మస్థలమని కొత్తగూడెం ప్రజలకు సేవ చేసే భాగ్యం కలగడం తన అదృష్టంగా భావిస్తున్నానని వనమా తెలిపారు. తన తుది శ్వాస వరకు కొత్తగూడెం ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని, కొత్తగూడెం ప్రజలు తనను ఆదరిస్తున్న తీరు తాను ఎన్నడూ మరువనని వనమా తెలిపారు. కొత్తగూడెం మున్సిపాలిటీలోని 6, 27వ వార్డులలో సుమారు 70 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన వనమాపార్కు, ప్రగతి మైదానంలో బాస్కెట్ బాల్ కోర్టు, రాజీవ్ పార్క్ లో మినీ ఫుట్ బాల్ కోర్టులను వనమా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, సింగరేణి జిఎం జక్కం రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ రఘు, కౌన్సిలర్లు కోలాపూరి ధర్మరాజు, వేముల ప్రసాద్, రుక్మేందర్ బండారి, పల్లపు లక్ష్మణ్, మునిగడప పద్మ , ఎంపీటీసీ భుఖ్యా రుక్మిణి, బిఆర్ఎస్ నాయకులు ఎంఎ రజాక్, కాసుల వెంకట్, టీబీజీకేస్ నాయకులు కాపుకృష్ణ, మసూద్, కూరపాటి సుధాకర్, మాదా శ్రీరాములు, క్లాసిక్ దుర్గా, పూర్ణ, గౌస్, బాలాజీ నాయక్, సురేందర్, దొమ్మేటి నాగేశ్వరరావు, మజీద్, రాజేందర్, రుద్రంపూర్ ప్రసాద్, సూర్యనారాయణ, కొయ్యాడ శీను, ఆవునూరు చంద్రయ్య, రెడ్డి బ్రదర్స్, పురుషోత్తం, కూరగాయల శీను, కర్రీ అపర్ణ, కుసపాటి శ్రీను, గుండా రమేష్, తెలుగు అశోక్, విజయ్, లచ్చిరాం, శీను, డాబా నాగేశ్వరావు, భీముడు, మాజీ సర్పంచి రుక్మిణి, ఎస్ మధుసూదన్ రావు, శేఖర్ మరియు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఎం నేత చావా అప్పారావుకు నివాళి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 25 (మనం న్యూస్)** : మండలంలోని మోటాపురం గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ నేత చావా అప్పారావు(78) శుక్రవారం గుండెపోటుతో మరణించారు విషయం తెలుసుకున్న సిపిఐఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ముతాపురం చేరుకొని అప్పారావు భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ అప్పారావు పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఆయన మరణం పార్టీ అభివృద్ధికి తీరని లోటు అన్నారు, భౌతికకాయాన్ని సందర్శించిన వారిలో సిపిఐ(ఎం) బి వి కే శ్రీనివాసరావు వాసిరెడ్డి వీరభద్రం బాగా అజిత చావకోటేశ్వరరావు చావా వెంకటేశ్వరరావు ఇంటూరి అశోక్, బెల్లం లక్ష్మి, ఏలూరి రంగారావు, గుడిమళ్ల మధు, చావా అజయ్ బాబు ఉన్నారు.

## ద్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మంత్రి పువ్వాడ, ఎమ్మెల్యే మెచ్చా



**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 25 (మనం న్యూస్)** : అన్నపురెడ్డిపల్లి మండలంలోని అబ్బుగూడెం గ్రామంలో రామచంద్ర హనుమత్ లక్ష్మణ సాహిత స్వామి వార్ల, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు లను ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం యోగశాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి భారత్ లావణ్య, బిఆర్ఎస్ నాయకులు బోయినపల్లి సుధాకర్ రావు, కొత్తూరు వెంకటేశ్వరరావు అచ్చిన రామకృష్ణ వేముల హరీష్, చల్లా రాంబాబు పాల్గొన్నారు.

## 27న ఖమ్మంలో సిపిఎం జిల్లా ప్లీనం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరు

**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 25 (మనం న్యూస్)** : సిపిఎం పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం ( ప్లీనం) ఈనెల 27వ తేది సోమవారం ఉదయం 10 గంటలకు, ఖమ్మం నగరంలోని ,యన్.ఎస్.పి.క్యాంప్‌లో గల మంచికంటి హాల్ నందు జరుగుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్లీనరీ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, జిల్లా ప్రజా సంఘాల ప్రాక్షన్ కమిటీ సభ్యులు, హోల్ టైమర్స్ మరియు జిల్లా సెంటర్ శాఖా కార్యదర్శులు హాజరు అవుతారని తెలియజేశారు. ప్లీనంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. సుదర్శన్‌రావులు పాల్గొంటారని తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సిపిఎం వైఖరి – పార్టీ నిర్ణయాలను పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వివరిస్తారని తెలిపారు. ఆహ్వానితులందరూ సమయానికి హాజరు కావాల్సిందిగా కోరారు.

## ఆయకట్టు చివర భూములకు సాగర్ జలాలు అందించాలి

- సీఈ కార్యాలయం వద్ద రైతులు 6 గంటలు పాటు ధర్నా
- వారబంది విధానం ఎత్తివేయాలి
- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్



**ఖమ్మం, ఫిబ్రవరి 25 (మనం న్యూస్)** : సాగర్ ఆయకట్టు చివర భూములకు సాగునీరు అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ ముదిగొండ మండలం వల్లాపురం, గంధసిరి గ్రామ రైతులు శనివారం ఖమ్మం ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కార్యాలయం వద్ద ఆరు గంటలు పాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా లో సాగర్ ఆయకట్టు పరిధిలో మొక్కజొన్న పంట ఎండిపోతున్న అధికారులు స్పందించడం లేదని అన్నారు. సాగర్ ఎడమ కాలువకు 11000 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేయాలని అందులో 7000 క్యూసెక్కుల నీరు ఖమ్మం జిల్లా ఆయకట్టు కు అందించాల్సిన బాధ్యత ఉందని అలా కాకుండా కేవలం రెండున్నర వేల క్యూసెక్కుల నీరు విడుదల చేయడం వల్ల బ్రాంచి కాలువలు తూములకు నీరు అందడం లేదని, అరకొరగా నీరు వచ్చిన జిల్లా అధికారులు ఆన్ ఆఫ్ వారబంది విధానం ద్వారా సాగర్ జలాలు సరఫరా చేయడం వల్ల ఆయకట్టు చివర భూములకు సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు. ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు కు విడుదల చేయాల్సిన ఏడు వేల క్యూసెక్కుల నీరు విడుదల చేయాలని ఆన్ ఆఫ్ వారబంది విధానం ఎత్తివేసి సాగర్ జలాలు మార్చి చివరి వరకు నిరంతరాయంగా సరఫరా చేయాలి అని డిమాండ్ చేశారు. పాలేరు రిజర్వాయర్ నీటి సామర్థ్యం తక్కువ అవుతున్న ప్రభుత్వం పట్టించుకోకుండా 13.5 అడుగులు కు నీటి సామర్థ్యం తక్కువ అవుతుంది అని సాగునీరు పూర్తి స్థాయిలో నిలుపుదల చేయడం సరికాదని అన్నారు. ఎండలు తీవ్రత ఎక్కువ అవుతున్న సందర్భంలో సాగు నీరు అవసరం పెరుగుతున్నది అని మొక్కజొన్న పంట గింజ పోసుకునే దశలో ఉంది అని, నాలుగు, ఐదు రోజులు నీరు అందకపోతే ఖమ్మం జిల్లాలో లక్ష ఎకరాల్లో మొక్కజొన్న దెబ్బ తింటుంది అని అన్నారు. చీఫ్ ఇంజనీర్ శంకర్ నాయక్ కార్యాలయం లో అందుబాటులో లేకపోవడం పాలేరు రిజర్వాయర్ వద్ద ఉండటంతో రైతులు ఆరు గంటల పాటు నిరసన కొనసాగించారు. చీఫ్ ఇంజనీర్ శంకర్ నాయక్ కు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వల్లాపురం, గంధసిరి రైతులు సమస్యలను ఫోను ద్వారా వివరించారు. సాగునీటి సమస్యలు వెంటనే పరిష్కారం చేస్తామని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం దష్టికి ఖమ్మం జిల్లా సాగర్ ఆయకట్టు సమస్య వివరించామని అదనపు నీరు విడుదలకు ప్రయత్నం చేస్తున్నాం అని చివరి భూములకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి వరప్రసాద్, రైతులు గోపాల్‌రావు, సురేష్, రమేష్, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు సతీష్ వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి పథకం దేశానికే ఆదర్శం

- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు



**మధిర, ఫిబ్రవరి 25 (మనం న్యూస్)**: మధిర మండలానికి చెందిన వివిధ గ్రామాల కళ్యాణ లక్ష్మి చెక్కుల ను శనివారం మధిర తహశీల్దార్ కార్యాలయంలో అధికారులు,మధిర మండల పట్టణ వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులతో కలిసి నేరుగా లబ్ధిదారులకు పంపిణి చేయడం జరిగింది. ఈ సదర్భంగా మాట్లాడుతూ దేశం ఎక్కడ లేని విధంగా తెలంగాణా లో కళ్యాణ లక్ష్మి పథకం ఒక పేద ఇంటి ఆడబిడ్డకు మేన మామ ల రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టారు అని అలాంటి గొప్ప నాయకుడికి మనందరం అండగా నిలిచి మన అందరి చల్లని దీవెనలు ముఖ్యమంత్రికి అందించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథం పెంచడానికి సైన్స్ ఫెయిర్ దోహదం

## – విశ్వశాంతి సైన్స్ ఫెయిర్ వేడుకల్లో సత్తుపల్లి సిఐ కరుణాకర్
## – 240 నమూనాలతో ఆకట్టుకున్న విద్యార్థులు.




**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 25 (మనం న్యూస్):** విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం , స్వతంత్ర ఆలోచన , సృజనాత్మకత పెంచడానికి విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన( సైన్స్ ఫెయిర్) ఎంతగానో దోహద పడుతుందని సత్తుపల్లి సిఐ కరుణాకర్ పేర్కొన్నారు.ప్రతిష్టాత్మక నోబెల్ విజేత సివి .రామన్ జయంతి (ఫిబ్రవరి 28) ని పురస్కరించుకొని శనివారం విశ్వశాంతి విద్యాలయం విద్యార్థులు 240 నమూనాలు, వర్కింగ్ మోడల్స్ తో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. సత్తుపల్లి సిఐ కరుణాకర్ ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సాంకేతిక ప్రతిభను ప్రోత్సహించడం, సైన్స్ పట్ల విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి , భవిష్యత్తు శాస్త్రవేత్తలను తయారు చేయడానికి ఇటువంటి కార్యక్రమాలు పాఠశాల దశలో విద్యార్థులకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. సత్తుపల్లి అగ్నిమాపక అధికారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు ద్వారా విద్యార్థులకు చదువులో బట్టి పట్టే విధానం నుంచి బయటపడవచ్చునని సూచించారు. ఈ రకంగా జ్ఞానాన్ని ,నైపుణ్యాన్ని పెంచుకోవడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం అభివృద్ధి చెందుతుంది అన్నారు. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ... సైన్స్ తోనే నేటి మానవ జీవితం ముడిపడి ఉందన్నారు. కొత్త పరిశోధనలు సమాజ ప్రగతికి బాటలు అవుతాయని తెలియజేశారు. విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో యాజమాన్యం సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బీజేపీ దూకుడు

## – ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలన
## – ఏకకాలంలో రుణ మాఫీ చేయలేదు
## – కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలంలోని గ్రామంలో బీరోలు నిర్వహించిన ప్రజా గోస.. బీజేపీ భరోసా యాత్రలో భాగంగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బీజేపీ నాయకులు దూకుడు పెంచారని.రానున్న అసెంబ్లీ ఎన్నికల నాటికి క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం దృష్టి సారించిందని అన్నారు.ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని, బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసేందుకే ప్రజా గోస.. బీజేపీ భరోసా యాత్రను ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు.గత 8 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కి నోచుకోలేదని ధ్వజమెత్తారు.తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని ఆయన మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటైనా నెరవేరాయా అని ఆయన ప్రశ్నించారు.రైతుబంధు పేరిట ఎకరాకు రూ.5వేలు ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకొంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతమంది ధనికులు రైతుబంధు తీసుకుంటాన్నారో చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన నిలదీశారు.రైతు రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేయని బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడం విడ్డూరమని ఆయన విమర్శించారు.1200 మంది అమరవీరుల ప్రాణత్యాగం ద్వారా తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం.. కల్వకుంట్ల కుటుంబం పాలైందని. తండ్రీకొడుకులకు అబద్ధాలు ఆడటంలో నోబెల్ బహుమతి ఇవ్వాలని అన్నారు. గ్రామాలలో అభివృద్ధి జరుగుతోందని అబద్ధపు ప్రచారాలు చేస్తు ప్రజలకు అది చేస్తాం.. ఇది చేస్తామని ఆశ చూపించి, దారుణంగా మోసం చేస్తున్నారని ఆయన మండిపడ్డాడు. కేసీఆర్లా ప్రధాని మోదీకి ఫామ్ హౌస్లు, వేల కోట్లు లేవని. పేద కుటుంబం నుంచి వచ్చిన మోదీ దేశ ప్రధాని అయ్యారని కరోనా టైంలో మోదీ తీసుకున్న నిర్ణయాలతో ప్రజలు ఇప్పుడు క్షేమంగా ఉన్నారని ఆయన అన్నారు.కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కెళ్ళపల్లి నరేంద్రరావు,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గుండా శ్రీనివాస్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మేకా సంతోష్ రెడ్డి, ,మండలం అధ్యక్షుడు బొడ్డుపల్లి ప్రసాద్,మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ యువ మోర్చా మండలం అధ్యక్షుడు గంట్ల లక్ష్మారెడ్డి గుండా గోవర్ధన్, ఇందురి మహేష్, పెనుగొండ ఉప్పలయ్య, దాసరి రమేష్, దోసపాటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎంపీ పొంగులేటి



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం తిరుమలాయపాలెం మండల పరిధిలోని పలు గ్రామాల్లో జరిగిన శుభకార్యాలలో పాల్గొన్నారు మొదట సుబ్లేడ్ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ధ్వజస్తంభ పున ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు సుబ్లేడు చెందిన. రెడ్డి స్వాతి దంపతులకు కుమార్తె చిన్నారిని దీవించారు అనంతరం బిఆర్ఎస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి నివాసంలో అల్పాహారం స్వీకరించారు అనంతరం రఘునాథపాలెం బిఆర్ఎస్ నాయకులు వారా వెంకటేశ్వరావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు అనంతరం గ్రామంలో ఓ వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు మరియు ముజాతీపురం గ్రామంలో పుష్ప అలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను దీవించారు. మొదట పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ టిఆర్ఎస్ రాష్ట్ర మహిళ నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి జిల్లా నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య బిఆర్ఎస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ మండల రైతుబంధు సమన్వయ సమితి కన్వీనర్ చావా శివరామకృష్ణ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీర అభిమాని బోడ పట్ల సతీష్ రాజు గౌడ్ సుబ్లేడ్ సర్పంచ్ పోలే పొంగు సంజీవులు పుల్లూరు ఏకమ్మ నాగరాజు సుబ్లేడ్ మాజీ సర్పంచ్ భూక్య వీరన్న ఎంపీటీసీ గుగ్గిల అంబేద్కర్ ఉపసర్పంచ్ సిరి గద్దె ఉపేందర్ బిఆర్ఎస్ నాయకులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి మోర బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# 28న ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం అవగాహన సదస్సు

**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 25 (మనం ప్రతినిధి) :** ఈనెల 28న ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం, ( పి ఎం ఈ జి పి) పి ఎం ఎఫ్ ఎం ఈ పథకం టీ ప్రైడ్ టి ఐడియా పథకాల గురించి అవగాహన సదస్సు (ఇడిపి) ను భద్రాచలం ఐటిడిఏ గిరిజన భవనం మీటింగ్ హాల్ నందు ఉదయం 10:30 గంటల నుండి నిర్వహించనున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ టి సీతారాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో నూతన పరిశ్రమల ఏర్పాటు చేయుటకు పాటించవలసిన విధివిధానాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో నిరుద్యోగులు పారిశ్రామికవేత్తలు వ్యాపారులు విద్యార్థులు హాజరై నూతన పరిశ్రమల ఏర్పాటు చేయుటకు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.




# వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు

**ఎర్రుపాలెం, ఫిబ్రవరి 25 (మనం న్యూస్):** ఓం నమో వెంకటేశాయ: తెలంగాణ చిన్న తిరుపతి గా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం జమలాపురం నందు స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల దర్శనార్థం స్వామివారిని అమ్మవారల సహిత పల్లకిలో ఊరేగింపు చేశారు .భక్తులు ఆలయ కమిటీ వారిచే ఏర్పాటు చేయబడిన అన్నప్రసాదాలను స్వీకరించారు.

# మాజీ సర్పంచ్ జయమ్మ కుటుంబాన్ని పరామర్శించిన బొమ్మెర రామ్మూర్తి



**మధిర, ఫిబ్రవరి 25 (మనం న్యూస్):** మధిర మండలం పరిధిలో చిలుకూరు గ్రామం నందు మాజీ సర్పంచ్ నిడమనురి జయమ్మ కుమారుడు ఇటువల్లే అకాల మరణం పొందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మధిర నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ బొమ్మెర రామ్మూర్తి . ఈ కార్యక్రమంలో మర్లపాడు సొసైటీ వైస్ చైర్మన్ తాటి సురేష్ , డాక్టర్ లక్ష్మి ప్రకాష్ , వేల్పుల పవన్ కళ్యాణ్ , మాజీ సర్పంచ్ పరిమి బెంజిమెన్ , చింటూ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం తీసుకోవడం వల్లే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తారు

**మధిర, ఫిబ్రవరి 25 (మనం న్యూస్):**పౌష్టికాహారం తీసుకోవడం వల్ల విద్యార్థులు శానరికంగా మానసికంగా అభివృద్ధి చెంది మెరుగైన ఫలితాలు సాధిస్తారనిదెందుకూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పెరుగును తన సొంత ఖర్చులతో అందిస్తున్నట్లు ప్రకటించినసొసైటీ అధ్యక్షులు మరియు గ్రామ పంచాయతీ సర్పంచ్ కోట వెంకటకృష్ణ, విజయశాంతి దంపతులు అన్నారు. దెందుకూరులో జరిగిన విద్యా కమిటీ సమావేశంలో రానున్న రోజుల్లో వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని విద్యార్థిని విద్యార్థులకు దెందుదుకూరు గ్రామంలో ఉన్న మొత్తం ప్రాథమిక,ఉన్నత పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లో తమ సొంత ఖర్చులతో సుమారు 30 లీటర్ల పెరుగును వారికి అందిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు కోటా వెంకటకృష్ణ, గ్రామ సర్పంచ్ కోట విజయశాంతిలు తెలిపారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు ప్రత్యేకంగా వేసవిని దృష్టిలో పెట్టుకొని పెరుగును అందించడం పట్ల ఉపాధ్యాయులు వీరికి కృతజ్ఞతలు తెలిపారు.



# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో హెట్రో వారి ఎలిజిబిలిటీ టెస్ట్

## – పేద , తెలివైన విద్యార్థినీ,విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రవేశ పరీక్ష

**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 25 (మనం న్యూస్):** ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత ,రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి , విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద సంయుక్తాద్వార్యం మరియు సహకారంతో ఉచిత ఇంజనీరింగ్ విద్యను సాయిస్ఫూర్తి స్టూడెంట్ స్పాన్సర్షిప్ కార్యక్రమం (లాభాపేక్ష లేనిది,దాతృత్వం) ద్వారా 100మంది విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను అందించే ఉద్దేశంతో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలిజిబిలిటీ టెస్ట్ నిర్వహించటం జరుగుతుందని నిర్వహా కులు మరియు కళాశాల సెక్రటరీ, కరస్పాం డెంట్ దాసరి. ప్రభాకర్ రెడ్డి పత్రిక ప్రకటన విడుదల చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:వూటుకూరి. శేషారత్న కుమారి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఎంపీసీ మొదటి సంవత్సరంలో 380 మారక్స్ ఉన్న విద్యార్థినీ, విద్యార్థులకు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో మార్చి5, 2023వ తేదీన(ఆదివారం) ఎలిజిబిలిటీ టెస్ట్ ఉంటుందని ఎలిజిబిలిటీ టెస్ట్ కు వచ్చే విద్యార్థినీ,విద్యార్థులు తమతో పాటు ఇంటర్మీడియట్ ఎంపీసీ ఫస్ట్ ఇయర్ మార్కులు లిస్ట్(మెమో జిరాక్స్ కాపీ)ఏదైనా గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీ తీసుకోని రావాలని తెలియ జేసారు.ఈ అవకాశాన్నివి ద్యార్థినీ, విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. సాయిస్ఫూర్తి స్టూడెంట్ స్పాన్సర్షిప్ కార్యక్రమం ఎలిజిబిలిటీ టెస్ట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి నాలుగు సంవత్సరాలు ఇంజనీరింగ్ విద్యను ఉచితంగా అందించడమే కాకుండా మొదటి సంవత్సరంలో జాయిన్ అయిన విద్యార్థులకు జాయినింగ్ ఇన్సెంటివ్ క్రింద రూ. 30,000 ఇవ్వడం జరుగుతుందని , మరిన్ని వివరాలకు తమ వెబ్ సైట్ (ఆన్లైన్/ఆఫ్లైన్)లో తమ వివరములను నమోదు చేసుకోవచ్చు. లేదా



నేరుగా కూడా కళాశాలలో సంప్రదించ వచ్చునని చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి , కళాశాల డైరెక్టర్ డాక్టర్.చెన్నుపాటి .విజయకుమార్ , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి , కళాశాల చీఫ్ కౌన్సిలర్ కోటగిరి. వెంకటజవహర్ , అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై రేగా హామీ

**– కొత్తగూడెంలో ఇళ్ల స్థలాల కేటాయింపుకు కృషి**
**– ప్రభుత్వ విప్ రేగా కాంతారావును కలిసిన భద్రాచలం జర్నలిస్ట్ జేఏసీ ప్రతినిధులు**
**– ఏజెన్సీ జర్నలిస్టులకు న్యాయం చేయాలని వినతి**

**భద్రాచలం, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు చర్యలు చేపడతానని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగ కాంతారావు భరోసా ఇచ్చారు. భద్రాచలం జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ ( జేఏసీ ) ఆధ్వర్యంలో శనివారం పినపాక నియోజకవర్గం కరకగూడెం గ్రామంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ని కలిసి జర్నలిస్టుల స్థలాలకు సంబంధించిన సమస్యపై చర్చించి, వినతి పత్రం అందజేశారు.9.11.22 న సీఎంవో నుంచి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తీసుకొచ్చిన143 సర్క్యులర్ అనుసరించి కొత్తగూడెం 143 సర్వేలో జిల్లాలోని జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాల ప్రక్రియను వేగతరం చేసి, జిల్లావ్యాప్తంగా పనిచేస్తున్న అన్ని మండల విలేకరులకు ఇళ్ల స్థలాలు వచ్చేలా తమరు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన రేగ ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.అవసరమైతే ఈ విషయం మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ విప్ రేగా గారిని కలిసిన వారిలో భద్రాచలం జర్నలిస్టు జేఏసీ ప్రతినిధులు మొబగాపు ఆనంద్ కుమార్ ( టి యు డబ్ల్యూ జె ఐ జే యు ), తోటమల్ల బాలయోగి ( టి యు డబ్ల్యూ జే ), కర్రా అనిల్ రెడ్డి ( టి డబ్ల్యూ జె ఎఫ్ ), కాటా సత్, పూనెం ప్రదీప్, డి. రవికుమార్ , గందేబోయిన వెంకటేశ్వర్లు , సాయి సంపత్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# సింగరేణి గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేసిన డీజీఎం పర్సనల్ ఎస్. రమేష్

**మణుగూరు, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** సింగరేణి యాజమాన్యం ఆదేశాల మేరకు 2022వ సంవత్సరంలో కనీసం వంద మస్టర్లు కూడా చేయకుండా గైరు హాజరైన ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పీకే ఓ సి ప్రాజెక్ట్ ఆఫీసర్ కార్యాలయంలో డి జీ ఏం పర్సనల్, ఎస్ రమేష్, గుర్తింపు సంఘం వైస్ ప్రెసిడెంట్ వి ప్రభాకర్ రావు , మెడికల్ సూపరిడెంట్, సురేష్ , ప్రాజెక్టు మేనేజర్ రాముడు మరియు ఉత్తమ ఉద్యోగులతో కూడిన కమిటీ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గైరు హాజరు ఉద్యోగుల ఆరోగ్య,ఆర్థిక పరిస్థితి మరియు కుటుంబ పరిస్థితులను కమిటీ తెలుసుకోవడం జరిగింది. గైరు హాజరు



వలన సంస్థకు కలిగే నష్టాన్ని వారు వివరించడం జరిగింది. ఇకముందు కారణం లేకుండా గైరు హాజరైనట్లయితే కంపెనీ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొనవలసి ఉంటుందని కమిటీ తెలియజేసింది. ఈ కార్యక్రమంలో గైర్హాజర్ కార్మికులతో పాటు సీనియర్ పిఓ రామేశ్వర్, సంక్షేమ అధికారి మథర్ సాహెబ్, ఫిట్ సెక్రటరీ బుద్ధ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# విజయవంతమైన రక్తదాన శిభిరం



**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** మండలంలోని వరంగల్ క్రాస్రోడ్డులో ఉన్న పూజ్యశ్రీ మాధవన్జీ అవేర్ హాస్పిటల్లో శనివారం నిర్వహించిన రక్తదాన శిభిరం విజయవంతమైందని అవేర్ హాస్పిటల్ ప్రతినిధి కోటిరెడ్డి తెలిపారు. ఈ శిభిరంలో 27 మంది యువకులు (పూల్వామా ఘటనలో వీరమరణం పొందిన వీరజవాన్లకు నివాళులర్పిస్తూ) స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన డేర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. కిరణ్ మాట్లాడుతూ రక్తదానం అన్ని దానాల్లో కెల్లా గొప్పదని, దీని వల్ల కొంత మంది ప్రాణాలు కాపాడవచ్చన్నారు. ఈ సందర్భంగా డేర్ కళాశాల నుంచి విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ శిభిరాన్ని డాక్టర్ కొల్లి అనుదీప్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో డేర్ కళాశాల సిబ్బంది డి. రవిచంద్ర, లాలు, ప్రసన్నకుమారి, డాక్టర్ హరి, రమేష్, కోటిరెడ్డి, వీరాచారి పాల్గొన్నారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న డీసీఎంఎస్ వైస్ చైర్మన్



**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పలు వివాహ వేడుకల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. మరియు ఇందిరానగర్ కు చెందిన చిన్నం లక్ష్మీనారాయణ కుమారుని వివాహ వేడుకల్లో కొత్వాల పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కాపర్తి వెంకటాచారి కుమార్తె వివాహం సందర్భంగా కొత్వాలతోపాటు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు పాల్గొని,వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సందు ప్రభాకర్, గంధం నరసింహారావు,అన్నెం ప్రభాకర్,బర్ల వెంకట్రావు,ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష రూపాయలు రుణమాఫీ ఇవ్వాలి : ఏఐకేఎస్

## – తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నాలో జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు



**బోనకల్, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు లక్ష రూపాయల వరకు బ్యాంకు రుణాలు మాఫీ చేస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చి పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం దురదృష్టకరమని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర నాయకులు జక్కుల రామారావు అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు బోనకల్ మండల రెవెన్యూ కార్యాలయం ముందు జరిగిన రైతుల ధర్నాను దేశించి ఆయన ప్రసంగించారు. రుణమాఫీ చేయకపోవడం వల్ల బ్యాంకుల్లో వడ్డీలు పెరిగి, రైతులు తిరిగి రుణాలు లేక వ్యవసాయానికి పెట్టుబడులు ప్రైవేటు అప్పులు దొరక్క తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే లక్ష రూపాయలు రుణమాఫీ చేయాలని అయనడిమాడ్ చేశారు. సాదా బైన ద్వారా రైతులకు పట్టా లు ఇవ్వాలని, అసైన్మెంట్ భూములకు పట్టాలు ఇవ్వాలని గ్రామ గ్రామాన పంటల దాచుకోనెందుకు గోదాములు ప్రభుత్వంమే నిర్మించాలని అయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ధరణిలో తప్పుడు తడకలను సరి చేయాలని, డొంకలు రహదారులు అక్రమనకు గురికాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,పంటలు గిట్టుబాటు ధర కల్పించాలని కౌలు రైతులకు రైతు భీమా పథకం ఇవ్వాలని ఈ సందర్భంగా అయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. బోనకల్ మండలంలో మొక్కజొన్న పంటకు చివరిదాకా సాగర్ జలాలు ఇవ్వాలని అయన ఎన్ ఎస్ పి అధికారులను కోరారు. అనంతరం తాసిల్దార్ కి వినత పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు వెంగళం ఆనందరావు, జక్కుల నాగభూషణం, సాధనపల్లి అమర్నాథ్, వాళ్ళెబోయిన బ్రహ్మం, ఏ పవన్ కుమార్ షేక్ మస్తాన్, షేక్ నాగుల్ మీర తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే సాధించాం... సాధించుకుందాం..

- టీజీఎస్ నేత రమావత్ శ్రీరాంనాయక్
- తండాల అభివృద్ధికి ప్రత్యేక బోర్డు ఉండాలి
- పోరాటపటిమగల సంఘం టీజీఎస్
- పోడు పట్టాల పండగ చేసుకుందాం
- వైరా ఎమ్మెల్యే రాములునాయక్






**కారేపల్లి, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** గిరిజన సమస్య పరిష్కారమే ఏజెండాగా గిరిజన సంఘం అవిర్భవం జరిగిందని ఎన్నో లాఠీ దెబ్బలు, నిర్భాంధాలు ఎదుర్కొని చాలా సమస్యలు పరిష్కారం సాధించుకున్నామని, పాలకుల నిర్భాంధాలకు తగ్గేది లేదని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ శ్రీరాంనాయక్ అన్నారు. తెలంగాణ గిరిజన సంఘం(టీజీఎస్) ఖమ్మం జిల్లా మాహాసభ కారేపల్లిలో శనివారం అట్టహాసంగా జరిగింది. బానోత్ బాలాజీ అధ్యక్షతన జరిగిన మహాసభలో రమావత్ శ్రీరాంనాయక్ మాట్లాడుతూ 20 సంవత్సరాల పోరాట ఫలితంగా పోడుహక్కులు సాధించుకుంటున్నామని, హక్కుల కోసం దేశద్రోహం కేసులు, నెలల తరబడి జైలులో మగ్గిన చరిత్ర తెలంగాణ గిరిజన సంఘం నేతలదన్నారు. పోడు కోసం పోరాటం చేస్తున్న పేదల పక్షాన నిలిచి వారికి అండగా నిలిచిందన్నారు. తండాలను పంచాయతీలుగా చేయాలని గిరిజన సంఘం పోరాడిరదని, నూతన తండా పంచాయతీ ఒకదానికి రూ. 5 కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తండాల అభివృద్ధికి కర్ణాటక రాష్ట్ర తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రంలోని బీజేపీ గిరిజనులకు చేసింది ఏమి లేదన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టటానికి గద్దలాగా వాలుతుంటారన్నారు.

**పోడు పట్టాల పండుగ చేసుకుందాం : వైరా ఎమ్మెల్యే రాములునాయక్**

తెలంగాణ గిరిజన సంఘం పోరాట పటిమగల సంఘమని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ కొనియాడారు. గిరిజన సంఘం మహాసభకు ముఖ్యఅతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పోడు హక్కుల కోసం గిరిజన పోరాటం స్పూర్తిదాయకమన్నారు. గిరిజన బాధలు తెలిసిన నేత కేసీఆర్ పోడుకు హక్కు కల్పించటానికి పూనుకున్నారని త్వరలో అన్ని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పోడు పట్టాల పండుగ చేసుకుందామన్నారు. పోడుకు హక్కులిచ్చి గిరిజనులు ఆశీర్వాదంను సీఎం కేసీఆర్ తీసుకుంటారన్నారు. గిరిజన జాతీ ఐక్యతతోనే పటిష్టం అవుతుందన్నారు. గిరిజన హక్కులకు మోడీ అడుగడుగున అడ్డు పడుతున్నారని విమర్శించారు. అటవీ హక్కుల దక్కకుండా అటవీ సంరక్షణ నిమావళి తీసుకవస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు అమోదించకుండా అడ్డుచెప్పుతుందని ఆక్షేపించారు. 33 గిరిజన తెగులు కలిసి వేదిక పంచుకుందామని, కలహించుకుంటే హక్కులు హరించబడతాయన్నారు. గిరిజన రక్షణకు ఉన్న చట్టాలను దుర్వినియోగం చేసి సమాజానికి చులకన కావద్దని హెచ్చరించారు. పోడు సాగు చేస్తున్న గిరిజనేతరులు ఎవరు ఆదైర్య పడవద్దని వారికి ముఖ్యమంత్రి కేసీఆర్ భరోసా ఇస్తున్నారన్నారు.

**ప్రభుత్వ హామీలు అమలు చేయాల్సిందే : గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిందేనని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రంనాయక్ డిమాండ్ చేశారు. గిరిజన సంఘం జిల్లా 3వ మహాసభలో తీర్మాణాలను అయన ప్రవేశ పెట్టారు. జిల్లా పునర్విభజన సందర్భంగా ఖమ్మం జిల్లాకు ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటుకు సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారన్నారు. దానిని వెంటనే అమలు చేయాలని, చేయించాల్సిన బాధ్యత గిరిజన ప్రజాప్రతినిధులు తీసుకోవాలని కోరారు. ఐటీడీఏ లేక జిల్లా గిరిజనులు సంక్షేమ పధకాలకు దూరం అవుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యతోనే గిరిజన జాతీ మనుగడ ఆధారపడి ఉందని, ఏజన్సీలో అశ్రమ పాఠశాలల్లో అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు వాటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఏజన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజనుల ఉపాధీ ముడిపడి ఉన్న బయ్యారం ఉక్కు పరిశ్రమపై కేంద్రం మాట మార్చిందని, రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు పూనుకోవాలని కోరారు. గిరిజన యువతకు ఉపాధి మార్గాలను చూపే ట్రైకార్ రుణాలు మంజూరైనా యూనిట్లు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మండలంలో 30 పడకల ఆసుపత్రి, ఇండ్లు లేని పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, మండల కేంద్రాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ఏర్పాటు చేయాలని కోరారు.

**గిరిజన సంప్రదాయ నృత్యంతో ర్యాలీ :**

తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా 3వ మహాసభ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ ఆకట్టుకుంది. కారేపల్లిలోని మండల కార్యాలయాల నుండి గిరిజన సంప్రదాయ నృత్యాలు, డప్పు దరువులతో ర్యాలీ కొనసాగింది. ర్యాలీ ముందు గిరిజన సంఘం నేతలు ప్రజలకు అభివాదం చేస్తూ సభ ప్రాంగనం వరకు కదిలారు. మహాసభలో గిరిజన సంఘం జిల్లా ఇంచార్జీ బండి రమేష్, రైతు సంఘంరాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్, మాజీ వైరా ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, సర్పంచ్లు బానోత్ బన్సీలాల్, హలావత్ ఇందిరాజ్యోతి, కుర్సం సత్యనారాయణ, బానోత్ కుమార్, గుగులోత్ పద్మామంగ్యా, బిజ్జా రాము, కల్తి భద్రమ్మ, మొగిలి ఆదినారాయణ, గిరిజన సంఘాల నాయకులు దారావత్ సైదులు, అజ్మీర శోభన్నాయక్, వజ్జా రామారావు, వ్యసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు, సీఐటీయు కన్వీనర్ కే.నరేంద్ర, పోడు సంఘం నాయకులు పాసిన్ని నాగేశ్వరరావు, కేపీపీఎస్ నాయకులు తలారి దేవప్రకాశ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, అజ్మీర వీరన్న, అడ్డగోడ ఐలయ్య, వైఎస్ఆర్టీపీ నాయకులు ధర్మసోత్ రామునాయక్, భూక్యా దేవిలాల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# మేలైన పశుపోషణతో అధిక పాల ఉత్పత్తి

## – హెరిటేజ్ డైరీ ఏరియా మేనేజర్ సతీష్‌రెడ్డి

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** మేలైన పశు పోషణ ద్వారా పాడి రైతులు అధిక పాల ఉత్పత్తిని సాధించవచ్చునని హెరిటేజ్ డైరీ ఏరియా మేనేజర్ సతీష్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మోటాపురం గ్రామంలో కోదాడ హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పాల ఉత్పత్తుల పట్ల నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. పాడి పశువులకు దాణ ఏర్పాట్లు పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాలు పోసే ప్రతి రైతు పాల నాణ్యతను బట్టి ధరను నిర్ణయించడం జరుగుతుందన్నారు. హెరిటేజ్ డైరీలో పాలు పోసిన ప్రతి రైతుకు పది రోజులకు ఒకసారి వారి అకౌంట్లోనే డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులు హెరిటేజ్ డైరీని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి



సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరీ మేనేజర్ రజనీకాంత్, సూపర్వైజర్ మల్లయ్య, చావా కృష్ణమూర్తి, పాడి రైతులు బెల్లం సుబ్బయ్య, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్స్, స్టాఫ్ వర్తక సంఘం, వాసవి,వనిత క్లబ్స్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** పాల్వంచ గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్స్,స్టాప్ మరియు వర్తక సంఘం, వాసవి,వనిత క్లబ్స్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ గురించి ర్యాలీ నిర్వహించారు.ఈ స్వచ్ఛభారత్ అవగాహన కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పటల్ నందు మొక్కలు నాటడం జరిగింది పరిసరాలు మంచిగా ఉంటే ఆరోగ్యం బాగుంటుంది హాస్పిటల్స్ వచ్చే బాధ తప్పుతుంది అని స్లొగన్స్ ఇచ్చుకుంటూ పాల్వంచ పట్టణ వీధులలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ముక్కంటే శ్వరరావు,డాక్టర్ సోమరాజు దొర,వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్,మాట్లాడుతూ,పాల్వంచ పట్టణం పారిశ్రామిక ప్రాంతం కావడంతో ఎక్కువగా ఇండస్ట్రియల్ స్థాపించినందున ఎక్కు మొత్తంలో పొల్యూషన్ విడుదలయ్యే అవకాశం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించినట్టయితే మనం కొంతమేర ఆరోగ్యాన్ని బాగు చేసుకున్నట్లే అని అన్నారు.అంతేకాకుండా మన చుట్టూ ఉన్న పరిసరాలు మన ఇల్లు,వాకిలి,మన బజారు అన్ని పరిశుభ్రంగా ఉంచుకొని రోగాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని. అన్నారు.అనంతరం పాల్వంచ చాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలవాది ప్రకాష్ కు శాలువా కప్పి సన్మానం చేశారు మరియు, వాసవి క్లబ్స్ బాధ్యులు జూలూరు మల్లేష్, మణి,రోజా లక్ష్మి లకు కూడా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ పాద్య,డాక్టర్ పెండ్యాల అనూష మరియు హాస్పిటల్ స్టాప్,వాసవి వనిత క్లబ్ బాధ్యులు,జూలూరి మల్లేష్ జూలూరి మణి,ఆరంజ్ శ్రీనివాస్,ఉమాశంకర్, పెండ్యాల రోజా లక్ష్మి,ధారా నరసింహారావు, కొప్పరపు వీరబాబు ఉప్పల వెంకటేశ్వర్లు , శివ పాల్గొన్నారు.

# ఎఫ్ఎల్ఎన్ పటిష్టంగా అమలు చేయాలి



**ఎర్రుపాలెం, ఫిబ్రవరి 25 (మనం న్యూస్):** ఎర్రుపాలెం పాఠశాల సముదాయసమావేశం శనివారం నిర్వహించారు. కాంప్లెక్స్ పరిధిలోని 15 పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎల్ ఎన్ మండల నోడల్ అధికారి బి మురళీమోహన్రావు మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ పటిష్టంగా అమలు పరచాలని తక్కువ ఖర్చుతో లభ్యమయ్యే బోధనాభ్యాసన సామగ్రిని ఉపయోగించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు ఈ సందర్భంగా వచ్చే నెల నాటికి 90% ఎఫ్ ఎల్ న్ లక్ష్యాలు సాధించాలని తీర్మానం చేశామన్నారు ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థిని మరణానికి కాలేజీ యాజమాన్యమే బాధ్యత వహించాలి

## – సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్



**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** మండల కేంద్రం లక్ష్మీదేవిపల్లిలో జరిగిన సమావేశంలో సేవాలాల్ సేన మండలాధ్యక్షుడు హుస్సేన్ నాయక్ అధ్యక్షత వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ, ర్యాగింగ్ పెనుభూతం పేద వర్గాల విద్యార్థినుల పాలిట శాపంగా పరిణమించిందని, కాలేజీ యాజమాన్యాల లోపం కారణంగానే, కాకతీయ మెడికల్ కాలేజీలో చదువుతున్న ధరాత్ ప్రీతి బలవన్మరణానికి పాల్పడిందని, దీని కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని, కాలేజీ ప్రిన్సిపల్ ని ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఇస్లావత్ రామదాసు నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు బద్రునాయక్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు హుస్సేన్ నాయక్, సీతారాం నాయక్, టేకులపల్లి మండల అధ్యక్షులు నాగరాజు నాయక్, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి నా గురువు.. నా జీవితం...

**– వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారు ఖబర్దార్ రేగా కాంతారావు**
**– రూ. 100 కోట్లకు అమ్ముడుపోయి అడ్డంగా దొరికింది ఎమ్మెల్యే రేగానే**
**– మూడు తోకలు తగిలించుకొని పినపాకలో తిరుగుతున్నాడు**
**– మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కీలక వ్యాఖ్యలు**



**మణుగూరు, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మ్యానిఫెస్టో లో అన్ని భూటకపు వాగ్దానాలే .పినపాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని భూటకపు మాటలు చెప్పుకుంటు,నియోజకవర్గ ప్రజలను అన్ని విధాలా మోసం చేసుకుంటు,సోషల్ మీడియాలో డోలు కొట్టేది, బెదిరింపులకు పాల్పడేది పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అని పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం మండలంలో ని హనుమాన్ హోటల్ వద్ద పాయం వెంకటేశ్వర్లు తన నాయకులతో కలిసి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈమీడియా సమావేశంలో పాయం మాట్లాడుతూపినపాక నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే రేగా కాంతారావు పెద్ద సైతాన్ లాగా మారాడానని ఆయన ఆరోపించారు.నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యే ఉన్నప్పుడు బీటీపీఎస్ నిర్మాణం,వంద పడకల ఆసుపత్రి,ఆర్టీఓ కార్యాలయం,ఫైర్ స్టేషన్, గిరిజన భవనం, బీటి రోడ్లు,సీసీ రోడ్లు తదితర పనులన్నీతీసుకువస్తే నేడు ఎమ్మెల్యే రేగా కాంతారావు వాటికి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించి రేగానే అభివృద్ధి చేశాడాని చెప్పుకుంటు నియోజకవర్గంలో పిచ్చి పట్టిన కుక్కలాగా తిరుగుతున్నాడని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.నియోజకవర్గ ప్రజల కోసం పని చేసింది పాయం అయితే..ఆదిక్కుమాలినోడు రేగా కాంతారావు మాత్రం తానే పని చేశాడని చెప్పుకుంటు నియోజకవర్గంలో అచ్చోచ్చిన అంబోతులాగా తిరుగుతున్నాడని పాయం వెంకటేశ్వర్లు సంచలన ఆరోపణలు చేశారు రేగా కాంతారావు మూడు తోకలు తగిలించుకొని పినపాకలో తిరుగుతున్నాడు తప్ప ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదన్నారు.రేగా తాను తయారుచేసిన మ్యానిఫెస్టో లో అన్ని భూటకపు వాగ్దానాలు, ప్రజలను మోసం చేసే వాగ్దానాలు తప్ప మరొకటి లేదన్నారు.మ్యానిఫెస్టో లో చేసిన వాగ్దానాలు ఒక్క వాగ్దానం అయిన రేగా చేశాడా అని మీడియా సాక్షిగా పాయం ప్రశ్నించారు.మేనిఫెస్టోలో మణుగూరుని రెవెన్యూ డివిజన్ చేస్తానని చెప్పిన రేగా ఎందుకు చేయలేదని దుయ్యబట్టారు.ఎన్ని పార్టీలు మారాడో రేగా దద్దమ్మకే తెలియదని ఆయన ఎద్దేవా చేశారు.రేగా కాంతారావు ఆయన పక్కన ఉన్న కొంతమంది వ్యక్తులతో భూదందా,ఇసుక దందా,సెటిల్మెంట్స్ దందా చేస్తున్నాడని పాయం సంచలన వ్యాఖ్యలు చేశారు.భూదందా, ఇసుకదందా,సెటిల్మెంట్స్ దందాలలో రేగా కాంతారావుకు వాటా లేదా అని మీడియా సమక్షంలో నిలదీశారు.ఆదిక్కుమాలినోడు రేగా కాంతారావు పాలనలో పినపాక నియోజకవర్గం 10 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని,నియోజకవర్గం ఎంటువంటి అభివృద్ధి చెందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.అభివృద్ధి పేరుతో పార్టీ మారి ప్రజలను మోసం చేస్తూ కోట్ల రూపాయల ఆస్తులు సంపాదించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యే రేగా కాంతారావు అభివృద్ధి పేరుతో ఎన్నోఅక్రమ ఆస్తులు సంపాదించారని ఆయన కీలక ఆరోపణలు చేశారు.రేగా కాంతారావు తన సొంత మండలం అయిన కరకకగూడెం మండలంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేయలేని చవట అని ఎద్దేవా చేశారు.పాయం తన హయంలో 150 కోట్ల రూపాయలతో పులుసు బొంత ప్రాజెక్ట్ తీసుకువస్తే నేటికి ఆపనులు ప్రారంభం కాలేదన్నారు.పోడు భూముల విషయంలో పట్టాలు ఇప్పిస్తానని గిరిజనులను మోసం చేశారని ఆయన ఆరోపించారు.29,216 మందికి ఒక లక్ష 3600 ఎకరాలకు పోడు భూములకు పట్టాలు ఇచ్చి నీ నిజాయితీని నిరూపించుకోమని రేగాకు పాయం సవాల్ విసిరారు.ఎమ్మెల్యే రేగా కాంతారావు రూ.100 కోట్ల అమ్ముడుపోయి పినపాక ప్రజలను నిట్ట నిలువునా మోసం చేశారన్నారు.ఫామ్ హౌస్ లో రేగా కాంతారావుకి అక్కడ ఏం పని అని ప్రశ్నించారు. రూ. 100 కోట్ల అమ్ముడుపోయిన రేగా ఈనాడు పాయం గురించి మాట్లాడుతుంటే నవ్వువస్తుందని ఆయన అన్నారు.రేగా కాంతారావుకి నిజంగా దమ్ము ఉంటె నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి చేశాడో చూపించగలడా అని మీడియా సాక్షిగా ఆయన ప్రశ్నించారు.రేగా ఖబడ్దార్ వచ్చే ఎన్నికల్లో ప్రజలు నీకు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. పొంగులేటి నా గురువు..నా జీవితం ఆయనకే అంకితమన్నారు.సోషల్ మీడియాలో డబ్బా కొట్టేది ఆపి ప్రజల కోసం పని చేయమన్నారు. ఈసమావేశంలో మణుగూరు వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వర్లు, సమితిసింగారం ఉప సర్పంచ్ పుచ్చకాయల శంకర్, ముత్యాలమ్మనగర్ ఉప సర్పంచ్ తరుణ్ రెడ్డి,సుబ్బారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# పైసలు లేవు పనులు చేయలేం... సర్పంచులు..

**– వాడి వేడిగా సర్వసభ్య సమావేశం..**
**– ప్రగతి నివేదికను సమర్పించిన అధికారులు..**
**– గ్రామాల అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలి..**
**– ఎంపీపీ రేగా కాళిక..**



**కరకగూడెం, ఫిబ్రవరి 25 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రేగా కాళికా అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షత వహించిన ఎంపీపీ రేగా కాళిక మాట్లాడుతూ. గ్రామాల అభివృద్ధిలో అధికారులు ప్రతినిధులు అందరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రతి అధికారి ప్రతిరోజు గ్రామపంచాయతీలో పర్యటన చేసి సమస్యలు తెలుసుకోవాలని ఆమె ఆదేశించారు. అనంతరం అధికారులు తమ ప్రగతి నివేదికను సమర్పిస్తుండగా ఒక్కొక్క శాఖ నుండి అధికారులు తమ నివేదికను అందజేశారు మిషన్ భగీరథ అధికారులు తమ నివేదికను సమర్పిస్తూ ఉండగా సర్పంచుల నుండి పలు ప్రశ్నలు ఎదురై చర్చ ఒక్కసారి గా వేడెక్కింది. తమ గ్రామాలలో నీరు రావడంలేదని అధికారులకు ఎంత చెప్పినా పట్టించుకోవడంలేదని సర్పంచులు సభ దృష్టికి తీసుకొచ్చారు. కలగజేసుకున్న ఎంపీడీవో ఎంపీపీ సర్పంచులను సమదాయించి అధికారులను హెచ్చరించారు సమస్యను త్వరితగతిన పూర్తిచేసి వేసవికాలం రావడంతో తాగునీటి సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బట్టుపల్లి సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు మాట్లాడుతూ. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించాలని ఉద్దేశంతో సంక్షేమ కార్యక్రమాలను తూచా తప్పకుండా అమలు చేసి అప్పుల పాలయ్యామని వారన్నారు. పల్లె ప్రకృతి వనాలు క్రీడా ప్రాంగణాలు పూర్తి చేసినప్పటికీ సంబంధించిన బిల్లు ఇప్పటివరకు మంజూరు కాలేదని ఆవేదనను వ్యక్తం చేశారు. తమకు ఆత్మహత్యల శరణ్యమని అన్నారు. తర్వాత కరకగూడెం సర్పంచ్ ఊకే రామనాథం మాట్లాడుతూ. సర్పంచులకు సమాచారం ఇవ్వకుండా చెక్కులు మారుస్తున్నారని కనీసం సమాచారం అందించడం లేదని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు, పంచాయతీ సర్పంచులు ఫోన్ చేస్తే కార్యదర్శులు కనీసం స్పందించడం లేదని వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. తర్వాత సమత్ బట్టుపల్లి సర్పంచ్ పోలబోయిన శ్రీవాణి మాట్లాడుతూ. పరిషత్ కార్యాలయానికి వస్తే సర్పంచులకు కనీస మర్యాదలు దక్కడం లేదని ఎంపీడీవో, ఎంపీవో, లేరు అనే సమాధానం కూడా ఎవరు చెప్పడం లేదని ఆమె సభ దృష్టికి తీసుకువచ్చారు. తమకు రావాల్సిన బకాయిలు త్వరగా వచ్చే విధంగా చూడాలని లేనిపక్షంలో దీక్ష చేస్తామని ఆమె తెలిపారు. అనంతరం విద్యాశాఖ మీద సమీక్ష ప్రారంభించడంతో విద్యాశాఖ అధికారి వీరస్వామి తమ ప్రగతి నివేదికను సభ ముందు ఉంచారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు మాట్లాడుతూ. విద్యాశాఖ మీద అనేక ఆరోపణలు వస్తున్నాయని ప్రతిరోజు స్కూలుకు ఉపాధ్యాయులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు గ్రామాలలో పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించడానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పాఠశాలలను సర్పంచులు ఎంపీటీసీలు సందర్శించి సూచనలు చేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధిలో అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు సమన్వయం చేస్తూ ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో జడ్పిటిసి సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు



**బోనకల్, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** మండలంలోని చిరునోముల మల్లికంటి రామ తులసి మరణించడంతో శనివారం వారి పార్థివ దేహానికి నివాళు లర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం నిమ్మ తోట బాల బాలశౌరి ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతినీ తెలియజేశారు. జయరాజు ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు.నిమ్మ తోట జనార్దన్ అనారోగ్యంతో ఉండడంతో వారిని పరామర్శించారు బీరెల్లి కృష్ణ తల్లి తులసమ్మ దశ దిన కర్మక హాజరై వారి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు గార్లపాడు గ్రామాలు సీఎం రిలీఫ్ట్ ఫం చెక్కులను గుడికందుల సావిత్రి 60,000/- చాగంటి గోపయ్య 25,000/-రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ సిఫారసుతో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చొరవతో మంజూరైన 85000/-రూపాయల విలువ చేసి రెండు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీరు తూటికుంట్ల గ్రామంలో ఇటీవల మరణించినటువంటి దుంపల ప్రేమ్ కుమార్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు వేమూరి ప్రసాదు మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు ఉన్న ప్రజాప్రతి నిధులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# ఏసీబీ దాడులలో పట్టుబడిన గర్ల్స్ హైస్కూల్ హెచ్ఎం శ్రీలత

**– విద్యా వ్యవస్థలో లంచం ఆశించే వారికి గుణపాఠం**







**మధిర, ఫిబ్రవరి 25 (మనం న్యూస్)** : విద్యార్థుల భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా మార్చే దానిలో భూమిక ఉపాధ్యాయులు ఉంటుంది .ప్రతి ఒక్కరి చే ఎవడే వృత్తి ఏదైనా ఉంది అంటే అది ఉపాధ్యాయ వృత్తి కే ఆయన మచ్చని తెచ్చారు గరల్స్ హై స్కూల్ హెచ్ఎం యం శ్రీలత.కమిషన్ ఇస్తేనే చెక్కుల మీద సంతకం పెడతానని మధిర జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు శ్రీలత కాంట్రాక్టర్ మునుగోటి వెంకటేశ్వర్లను గత 20 రోజులుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మన బస్తి మనబడి పథకం కింద మధిర గరల్స్ హై స్కూల్ కి ప్రభుత్వం 24 లక్షలు మంజూరు చేసింది. ఆ నిధులతో సదరు కాంట్రాక్టర్ ముని గోటి వెంకటేశ్వర్లు 90శాతం పనులు పూర్తి చేశారు. దీనికిగాను హెచ్ఎం మరియు విద్యా కమిటీ పేరు మీద కాంట్రాక్టర్కు చెల్లించాల్సిన 7 లక్షల 88 వేల 446 రూపాయలు చెక్కు ఈ నెల మూడో తేదీన పాఠశాలకు వచ్చాయి. ఆ చెక్కలు ఇవ్వాలని సదరు కాంట్రాక్టర్ హెచ్ ఎం శ్రీలతని 20 రోజులుగా బ్రతిమాలుతున్నారు. 24 లక్షల రూపాయలకు రెండు శాతం అంటే 50వేల రూపాయలు కమీషన్ ఇస్తేనే చెక్కులు ఇస్తానని హెచ్ ఎం శ్రీలత కాంట్రాక్టర్ ను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. దీంతో గత్యంతరం లేక కాంట్రాక్టర్ వెంకటేశ్వర్లు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఎసిబి అధికారులు సూచన మేరకు శనివారం హెచ్ఎం శ్రీలతకు హైస్కూల్లో కలిసి 50,000 ఇచ్చేందుకు కాంట్రాక్ట్ ఒప్పుకొని శనివారం పాతికవేల రూపాయలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. దీనిపై ఖమ్మం ఎసిబి డిఎస్పి నారాయణ విలేకరులతో మాట్లాడుతూ కాంట్రాక్టర్ వద్ద మధిర బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీలత లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి ఏసీబీ కోర్టుకు తరలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# భద్రాచలం,వయా ఆర్లగూడెం, లక్ష్మీ నగరం బస్సు సర్వీస్ ప్రారంభం..

**దుమ్ముగూడెం :** ప్రయాణికుల సౌకర్యార్థం భద్రాచలం వయా తునికి చెరువు, రామచంద్రుని పేట, చెరుపల్లి, మారాయి గూడెం, ఆర్లగూడెం మీదుగా లక్ష్మీనగరం వెళ్ళుటకు భద్రాచలం డిపో ది27/02/2023 సోమవారం ఉదయం 8:30గంటలకు బస్సు ప్రారంభిస్తున్నట్టుగా డిపో మేనేజర్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బస్సు లక్ష్మీ నగరం లో ఉదయం 10 గంటలకు బయలుదేరి మరల ఆయా గ్రామాల మీదుగా తిరిగి భద్రాచలం చేరుకుంటుంది తిరిగి సాయంత్రం 5:00గంటలకు భద్రాచలం,బయలుదేరి లక్ష్మీనగరం6:30 చేరుకుంటుంది కావున ఆయా గ్రామాల ప్రయాణికులు బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పడాలని డిపో మేనేజర్ తెలిపారు.

# ప్రజలు కుక్కకాటుకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలి

## – జిల్లా కలెక్టర్ అనుదీప్





**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 25 (మనం ప్రతినిధి) :** ప్రజలు కుక్కకాటుకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. కుక్కల వృద్ధిరేటును తగ్గించేందుకు నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించుట, అత్యవసర వైద్య సేవలు తదితర అంశాలపై శనివారం ఐడిఓసి కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్కల సంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో తక్షణ చర్యలు చేపట్టి జాప్యం చేయక ఆపరేషన్లు నిర్వహించాలని చెప్పారు. సోమవారం నుండి ఆపరేషన్లు ప్రక్రియ ప్రారంభించాలని చెప్పారు. ఆపరేషన్ల ప్రక్రియ పర్యవేక్షణకు కుటుంబ నియంత్రణ కేంద్రంలో ప్రత్యేక అధికారులను నియమించాలని చెప్పారు. ప్రత్యేక పర్యవేక్షణకు కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ను నోడల్ అధికారిగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజలకు కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని, మిషన్మోడులో ప్రత్యేక వైద్యులను నియమించి ఆపరేషన్లు ప్రక్రియ చేపట్టాలని చెప్పారు. రోజుకు 100 కుక్కలకు ఆపరేషన్లు నిర్వహించాలని చెప్పారు. ఆపరేషన్లుకు తరలించేందుకు మున్సిపాల్టీలలో ప్రత్యేకంగా కుక్కలను పట్టుకునే వాళ్లతో పాటు వాహనాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. మున్సిపాల్టీలు, గ్రామ పంచాయతీలలో మాంసపు దుకాణ యజమానులతో సమావేశం నిర్వహించి వ్యర్థాలను బయట వేయకుండా అవగాహన చర్యలు చేపట్టాలని చెప్పారు. ఫంక్షన్ హాళ్లు, ళ్లలోని వ్యర్థాలను మున్సిపల్, గ్రామ పంచాయతీల సిబ్బందికి అప్పగించాలని, ఆరుబయట వేయొద్దని చెప్పారు. ఆరుబయట వేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కుక్క కోతికాటు మందులను అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులను ఆదేశించారు. కాటుకు గురైన ప్రజలకు అత్యవసర చికిత్సలు అందించాలని చెప్పారు. కుక్క కోతికాటుకు గురైన చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై నిరంతర పర్యవేక్షణ చేయాలని వైద్యుల పర్యవేక్షణలో ఉంచాలని చెప్పారు. ఈ సమావేశంలో డిపిఓ రమాకాంత్, వైద్యాధికారులు డాక్టర్ ముక్కంటేశ్వరావు, రామక్రిష్ణ, కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు, మణుగూరు మున్సిపల్ కమిషనర్లు రఘు, శ్రీకాంత్, అంకుష్వలి, మురళికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బోడేపూడి సేవా సమితి ఆధ్వర్యంలో వైద్య శిబిరం విజయవంతం



**మధిర, ఫిబ్రవరి 25 (మనం న్యూస్):** మధిర బోడేపూడి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి నెల నాలుగవ శనివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపుడి వేంకటేశ్వరరావు భవనం నందు వైద్య శిబిరాన్ని ఐదవ నెల విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు , బృందం ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. బోడేపూడి సేవా సమితి వైద్య శిబిరం ద్వారా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ మరియు శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ ఖమ్మం వారిచే ఉచిత కంటి పరీక్షలను నిర్వహించారు. అనంతరం బీపీ షుగర్ తదితర వ్యాధులకు నెల రోజులకు సరిపడా మందులను 100 /- రూపాయలకు అందిస్తున్నారు. సుమారు150 మంది రోగులు బీపీ షుగర్ పేషెంట్లు, కంటి వైద్య పరీక్షలు 400 వందల మంది మధిర బోడేపుడి సేవా సమితి వైద్య శిబిరంలో వైద్య సేవలు పొందినారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి మాట్లాడుతూ ప్రతి రోజూ వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా పీపీ షుగర్ లాంటి వ్యాధులను తగ్గించుకోవచ్చు అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించ వచ్చునని అన్నారు. శీతాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. షుగర్, బిపి మందులు దీర్ఘకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని, చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు గుండె, శ్వాసకోశ అనారోగ్య లక్షణాలు ఉన్నవారు తగినంత జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి వైద్య శిబిరం ఖమ్మం కమిటీ సభ్యులు అబ్దుల్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, పట్టణ కార్యదర్శి మండవ ఫణీంద్ర కుమారి పట్టణ కమిటీ సభ్యులు పడకంటి మురళి, తేలపోలు రాధాకృష్ణ, , సాంబయ్య, , పాటిబండ్ల వెంకట్రావు, , బోడెపుడి శేషగిరిరావు,పల్లి కంటి విల్సన్,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్, వడ్రానపు మధు, ఆర్ఎంపీ డాక్టర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ జిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేడు కేటీపీఎస్ కార్మికులకు,జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం



**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 25 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కేటీపీఎస్ క్యాంపస్ లోని డిఏవి పాఠశాలలో నేడు 26-2-2023 ఆదివారం కేటీపీఎస్ ఉద్యోగులు కార్మికులు మరియు జర్నలిస్టుల కోసం డాక్టర్ జి ఎస్ ఆర్ ట్రస్ట్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. హైదరాబాద్ యశోద ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించనున్న ఈ వైద్య శిబిరంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు.ఈ వైద్య శిబిరంలో ఉచిత కన్సల్టేషన్ మందులు ఇవ్వడంతో పాటు వైద్య నిర్ధారణ పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా సర్జరీలు కూడా చేయడం జరుగుతుందని తెలిపారు. ఉచిత విద్య,వైద్యం,ఉపాధి ఉజ్వల భవిష్యత్తు కోసం అనే నినాదంతో ఏర్పాటు చేసిన డాక్టర్ జి.ఎస్.ఆర్ ట్రస్ట్ గత రెండు సంవత్సరాల నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఇందులో భాగంగానే కేటీపీఎస్ ఉద్యోగులు కార్మికులు మరియు జర్నలిస్టుల మిత్రుల కోసం ప్రత్యేకంగా ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి లక్షణాలు కనుగొని నివారణకు తగిన చర్యలు తీసుకోవచ్చు కావున కేటీపీఎస్ ఉద్యోగులు కార్మికులు మరియు జర్నలిస్టులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ గడల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు డాక్టర్ జి ఎస్ ఆర్ ట్రస్ట్ 900 00 37616 .

# దుమ్ముగూడెం పాఠశాలలో పేరెంట్స్ సమావేశం..



**దుమ్ముగూడెం, ఫిబ్రవరి 25 (మనం న్యూస్):** దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉదయం 10 వ తరగతి విద్యార్థుల తల్లదండ్రులు లతో సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అపకా,శంకర్ అధ్యక్షతన జరిగింది, పిల్లల హాజరు శాతం, వారి సబ్జెకట్స్ వారీగా తల్లిదండ్రు లతో ముఖాముఖి ఏర్పాటుచేసినారు, పిల్లల క్రమశిక్షణ, భవిష్యత్ లో రాబోవు పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలి, ఉదయం సమయం లో ఇంగ్లీష్,మాథ్స్ సబ్జెకట్స్ ప్రాక్టీస్ అవ్వడం, మధ్యహ్నం సమయం లో స్కూల్ పీరియడ్స్ లో జరిగే సబ్జెకట్స్ ఫాలో అవ్వడం, సాయంత్రం సమయం లో మిగిలిన లాంగ్వేజెస్ కంప్లీట్ చేస్తూ చదవాలని టీచర్స్ పిల్లలకు సలహా, సూచనలు ఇవ్వడం అయింది, ఈ కార్యక్రమం లో ఎస్ఎంసి సభ్యులు షేక్, హుస్సేన్ అహ్మద్, శ్రీవిద్య, సరిత, కుమారి, మరియు టీచర్స్ లక్ష్మణ్, బాలాజీ, రామకృష్ణ, రజనీ, సునీత, సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్స్ కోచింగ్ విద్యార్థులకు వసతులు కల్పించాలి

## –ఎస్సీ విద్యార్థుల ఉచిత గ్రూప్స్ కోచింగ్ సెంటర్ ను సందర్శించిన మాల మహానాడు నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 25 (మనం ప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉన్న అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో దళిత విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న గ్రూప్స్ ఫ్రీ కోచింగ్ క్యాంప్ ను భోజన విరామ సమయంలో సందర్శించి వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల. రవీందర్. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా దళితులకు ఫ్రీ కోచింగ్ అని గొప్పలు చెప్పుకుంటూ మారుమూల గ్రామాల నుంచి ఇక్కడికి వచ్చి కోచింగ్ తీసుకునే వారికి రోజు వచ్చి పోవాలంటే నిరుపేద దళితులకు అది ఎలా సాధ్యం వారికి కనీసం టీ ,భోజనాలు, కూడా ఏర్పాటు చేయకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అందువల్ల ఇక్కడ కోచింగ్ తీసుకునే వారి సంఖ్య కూడా చాలా తక్కువగా ఉందని కాబట్టి వెంటనే మారుమూల గ్రామాల నుండి వచ్చే వారికి జిల్లా కేంద్రంలో హాస్టల్ వసతి మరియు భోజన వసతి కల్పించాలని తెలియజేయడం జరిగింది . తద్వారా అక్కడ కోచింగ్ తీసుకునే వారి సంఖ్య పెరిగి దళిత బిడ్డలకు న్యాయం చేసిన వారు అవుతారని , వేసవికాలం దృష్టిలో ఉంచుకొని వారికి తగిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని, అంతేగాని ఫ్రీ కోచింగ్ అని చెప్పి ఇలా దళితులను దగా చేస్తే మాల మహానాడు తరపున ఈ పేద దళిత విద్యార్థుల పక్షాన పోరాటం తప్పదని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు గునిగంటి .కనకయ్య , ఎన్ టిమూర్తి ,శివ ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ప్రజాగోస–బీజేపీ భరోసా



**మధిర, ఫిబ్రవరి 25 (మనం న్యూస్):** తెలంగాణ లో బిజెపి వినూత్నంగా ప్రారంభించిన కార్యక్రమం ప్రజాగోస –బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ మీటింగ్ మధిర మున్సిపాలిటీలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిర్వహి స్తున్న కార్యక్రమానికి బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న పథకాలు, రైతులకు అందిస్తున్న ప్రధానమంత్రి పథకాల గురించి వివరించారు. ప్రజా గోస –బీజేపీ భరోసా మీటింగ్ కు భారీగా మహిళలు తరలివచ్చి పాల్గొన్నారు.ఈ సమావేశంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, బీజేపీ జిల్లా కార్యదర్శి, చిలువేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి, రామిశెట్టి నాగేశ్వరావు, పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కుంచం కృష్ణారావు,మహిళ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు, కుంచం మల్లేశ్వరి,సీనియర్ నాయకులు, సోమేశ్వరావు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ గ్రామీణ ప్రాంతాలలో శక్తికేంద్రాల కార్నర్ సమావేశాలు

**– ఆదరిస్తున్న ఇల్లందు నియోజకవర్గ ప్రజలు.**

**– బిజెపి ప్రభుత్వం మేకింగ్ ఇండియా పేరుతో తయారీ రంగంలో ముందుకు దూసుకుపోతుంది**

**– తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం రూ. 100 కోట్ల పెట్టుకొని సొంత విమానం కొనుక్కునే పనుల్లో నిమగ్నం**

**– బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గూగుల్ రామచంద్రనాయక్**

**ఇల్లందు, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** ఇల్లందు భారతీయ జనతా పార్టీ కార్యాలయం నుండి శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో జిల్లా అధికార ప్రతినిధి గూగుల్ రామచంద్రనాయక్ తెలిపిన వివరాల ప్రకారం. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 11వేల శక్తి కేంద్రాలలో కార్నర్ సమావేశాలు లు జరుగుతున్నాయి. అందులో భాగంగానే ఇల్లందు నియోజకవర్గంలో ఫిబ్రవరి 10నుండి శక్తి కేంద్రాల సమావేశాలు ఈ నెల 28వరకు జరుగుతున్నాయి. ఈ నియోజకవర్గంలో రెండు వందల నలభై బూతులు ఉండగా 73 శక్తి కేంద్రాలున్నాయి. ఇప్పటి వరకు 53 శక్తి కేంద్రాల పూర్తి ఐనాయి. ఈ కార్నర్ మీటింగులో కేసీఆర్ కుటుంబ పాలన తీరుతెన్నులు, వైఫల్యాలు ఈ దేశానికి కాంగ్రెస్ 60 ఏళ్ళుగా పాలించి అధోగతి చేసిన వైనాన్ని వివరించడం జరుగుతున్నది. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం గత 9 ఏండ్ల పాలన, కేంద్రా ప్రభుత్వ పథకాలు వివరించడం, జరుగుతోంది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్, బలగాని గోపికృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి గుగులోత్ రాంచందర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు సోమసుందర్, మైనార్టీ మోర్చారాష్ట్ర నాయకుడు విమల్ కుమార్ జైన్, గిరిజనమోర్చా రాష్ట్ర నాయకుడు భూక్యాశ్రీను నాయక్ అయిదు మండలాల అధ్యక్షులు,ఈసం వెంకన్న బయ్యారం, జస్వంత్ ఠాకూర్, గార్ల, జర్పుల రామారావు, కామేపల్లి, ధరావత్ బాలాజీ నాయక్, టేకులపల్లి, జర్పుల రాంచందర్ ఇల్లందు రూరల్, నాయకత్వం వహిస్తున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 9ఏండ్లలో పొరుగున ఉన్న చైనా,పాకిస్తాన్ దేశాల ఆట కట్టిస్తూ దేశంలో ఎటువంటి తీవ్రవాద ఘటనలకు తావు ఇవ్వకుండా పాలిస్తూ, మేకింగ్ ఇండియా పేరుతో తయారీ రంగంలో ముందుకు దూసుకో పోతుంటే రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం ఈ 9ఏండ్ల కాలంలో తన కుటుంబాన్ని దోచి పెట్టే పనుల్లో నిమగ్నమై 100ల కోట్లు పెట్టుకొని సొంత విమానం కొనుక్కునే పనుల్లో ఉండడం వంటి అంశాలను ప్రజలకు వివరించడం జరుగుతుంది.తెలంగాణ రాష్ట్రం సిద్దించినా విధానానికి వ్యతిరేకంగా కెసిఆర్ పాలన సాగుతోంది ఈరోజు... తెలంగాణ డబ్బులతో ముఖ్యమంత్రి కూతురు దుబాయ్ లోని బూర్జ్ ఖలిఫాలోని 62వ అంతస్థుల్లో ఫ్లాట్ కొనుక్కొని ఎంజాయ్ చేస్తుంటే ఇక్కడ మాత్రం పేదోడికి డబుల్ బెడ్ రూమ్ లు కట్టించి ఇవ్వలేని దుస్థితి నెలకొంది, ఎన్నడూ లేని విధంగా అవినీతి రాజ్యం ఎలుతోంది కెసిఆర్ ఎలుబడిలో.... సామాన్యులకు కనీస సౌకర్యం కల్పించడం చేతగాని అసమర్థ ప్రభుత్వం నడుస్తోంది తెలంగాణలో... ఆరు దశాబ్దాల కాలంలో జరగని అభివృద్ధి కేవలం 9ఏండ్లలో చేసి చూపించిన ఘనత భాజపా ది, అలాగే 10ఏండ్ల కాలంలో కె సి ఆర్ ప్రభుత్వం చేసిన నష్టాన్ని భాజపా మొదటిదఫాలోనే పూర్తి చేయగలదు, భాజపా చేయగలదని ఉత్తరప్రదేశ్ లో రుజువైంది యోగిజి ప్రభుత్వంలో... అందుకే 2వ సారి ప్రభుత్వంలోకి రాగలిగింది, అలాగే తెలంగాణలో కూడా అవకాశం ఇస్తే భాజపా తన మార్క్ అభివృద్ధి చేసి చూపించగలదు.



# దొంగతనాలను అరికట్టాలని ఎస్ఐ వరాల శ్రీనివాస్‌కు సిపిఎం బృందం వినతి



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** మండలంలో వివిధ గ్రామాల్లో వరుస దొంగతనాలను అరికట్టాలని శుక్రవారం రాత్రి చోరీకి గురైన రైతు విజయపాల్ రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి ఎస్సై వరాల శ్రీనివాస్ కు తెలంగాణ రైతు సంఘం సిపిఎం మండల కమిటీలు వినతి తిరుమలాయపాలెం మండలం గోల్ తండా పరిధిలో రైతు రావుల విజయపాల్ రెడ్డి అనే రైతు ఇంట్లో దొంగలు పది క్వింటాలు పత్తిని రైతు రాత్రి వేళ నిద్రిస్తున్న సమయంలో రైతు విజయపాల్ రెడ్డి మిర్చి కలంకాడికి కాపలా పోగా ఇంట్లో కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో వారు బయటికి వెళ్ళకుండా ఘడియలు పెట్టి ట్రాలీ ఆటోల ద్వారా పదికింటల పత్తిని దొంగలు దోచుకెళ్లారు అట్లాగే మండలంలో రైతులు మిర్చి కల్లాల దగ్గర దొంగల పడి నానా బీభత్సం మండలంలో సృష్టిస్తున్న పరిస్థితి ఉన్నది. అట్లాగే వరుసగా బంగారాలు ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళల మెడలో దొంగలు దొంగిలించి తీసుకుపోయిన పరిస్థితి ఉంది రాత్రి వేళలో రైతులు మిర్చి దొంగలు ఎప్పుడు వస్తారు అని చెప్పేసి రైతులు ఆందోళన చెందుతున్న పరిస్థితి ఈ మండలం ఇప్పటికైనా పోలీస్ శాఖ స్పందించి దొంగల ముఠాలను అరికట్టాలని అట్లాగే మండలంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రజల్ని ఆదుకోవాలని చెప్పి ఎస్సై వరాల శ్రీనివాస్ కు సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, విజ్ఞప్తి చేశారు ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ వరస దొంగతనాలను జరగకుండా అనేక రక్షణ చర్యలు తీసుకుంటున్నామని దొంగిలించిన సొమ్మును కూడా రికవరీ చేపడుతున్నామని భవిష్యత్తులో అట్లాంటివి జరగకుండా చర్యలు తీసుకుంటామని చోరీకి గురైన పత్తిని వెంటనే పట్టుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు తుళ్లూరి నాగేశ్వరరావు రావుల నర్సిరెడ్డి రైతు విజయ్ పాల్ రెడ్డి కొమ్ము నాగేశ్వరరావు నెర్సుల వెంకటేశు కొలిచలం స్వామి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ పాఠశాలల ప్రవేశాలకు 27 నుండి ఎంపికలు

**కారేపల్లి రూరల్, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** గిరిజన సంక్షేమశాఖ పరిధిలో నిర్వహిస్తున్న మోడల్ స్పోరట్స్ స్కూల్(బాలురు) కిన్నెరసాని, కాచనపల్లి (బాలికలు), వాటర్ స్పోరట్స్ ఆకాడమీ బోయినపల్లి, హైదరాబాద్ నందు 5వ తరగతి అంగ్లమాధ్యమంలో ప్రవేశాలకు ఎంపికలను 27,28 తేదిల్లో కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ ఖమ్మం జిల్లా డీడీ కృష్ణానాయక్ తెలిపారు. 9 నుండి 11 ఏండ్ల వయస్సు కల్గిన 4వ తరగతి చదువుతున్న అన్ని యాజమాన్యాల పాఠశాలల గిరిజన బాలబాలికలు ఎంపికకు అర్హులన్నారు. ఎంపికను 9 అంశాలలో బ్యాటరీ టెస్ట్ నిర్వహించటం జరుగుతుందన్నారు.

కాగా ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాల క్రీడా సామాగ్రికి ఏటీడబ్ల్యూవో నర్సింగ్ తిరుమలరావు రూ.5116 లను అందజేశారు. ఏటీడబ్ల్యూవో తండ్రి నర్సింగ్ సత్యనారాయణ జ్ఞాపకార్థం పాఠశాల హెచ్ఎం బీ.నామానాయక్కు నగదును శనివారం అందజేశారు. ఏటీడబ్ల్యూవో నర్సింగ్ తిరుమలరావును హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినంధించారు.

# రేగా విష్ణు చారిటబుల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**కరకగూడెం, ఫిబ్రవరి 25 (మనం న్యూస్):** మండల పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన ఆయం నరసింహారావు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు పాయం. రాజబాబు రేగా విష్ణు చారిటబుల్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ట్రస్ట్ ద్వారా శనివారం పాయం నరసింహారావు దశదినకర్మలకు పదివేల రూపాయలు మృతుడు కుటుంబానికి మండల అధ్యక్షులు రావుల సోమయ్య సీనియర్ నాయకులు రేగా సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సారయ్య నిట్టా.ప్రభాకర్, గొగ్గలి. బాటయ్య,కటకం.నరసింహులు,కొమరం.రవిందర్ పాల్గొన్నారు.



# పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించిన ఎస్ఎంసి చైర్మన్ కారంగుల లక్ష్మణ్

**బోనకల్, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** మండలంలో గోవిందపురం ఎల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఎస్ఎంసి చైర్మన్ కారంగుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎంసి చైర్మన్ లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రతి ఒక్క తల్లిదండ్రి తమ పిల్లలపై దృష్టి పెట్టాలని తెలియజేశారు పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి షేక్.రిజ్వాన్ వారి తండ్రి షఫీ పాఠశాలలో ఈ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎవరైనా ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ. 5000 నగదు ఇస్తానని తెలియజేశారు వారికి అభినందనలు తెలియజేశారు పాఠశాలలో ఇబ్బందులను అధిగమించటానికి తమ వంతు కృషి చేస్తామని పేరెంట్స్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ఎస్ఎంసి చైర్ కారాంగుల.లక్ష్మణరావు , గ్రామ సర్పంచ్ ఉమ్మినేని.బాబు, ప్రధానోపాధ్యాయులు పిల్లలమర్రి శివ బాలస్వామి విద్యార్థినీ విద్యార్థులు



# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాన్ని అధిరోహించాలి

**– మధిర ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ధీరజ్ కుమార్**



**మధిర, ఫిబ్రవరి 25 (మనం న్యూస్):** భరత్ డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమానికి మధిర ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ధీరజ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సులో జడ్జి ధీరజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదివి, తల్లి దండ్రుల ఆకాంక్షలకనుగుణంగా ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని, తద్వారా ఉన్నతమైన విలువలతో సమాజానికి సేవ చేయాలని పేర్కొన్నారు. సమాజంలోని అసాంఘిక శక్తుల పట్ల విద్యార్థినిలు మరియు మహిళలు జాగ్రత్త వహించాలని సూచించారు. కళాశాలలలో ర్యాగింగ్ పేరుతో తోటి విద్యార్థినీ విద్యార్థులను హింసించడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ఈ న్యాయ చైతన్య సదస్సులో న్యాయవాది చావలి రామరాజు, భరత్ కళాశాలల డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ మాధవ రెడ్డి, లీగల్ సర్వీసెస్ జూనియర్ అసిస్టెంట్ సూర్యనారాయణ, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రంగయ్య ఆశయ సాధనకు ఉద్యమించాలి

**– బీజేపీ మతోన్మాద భావజాలాన్ని తిప్పి కొట్టాలి**

**– సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ ఇన్‌చార్జ్ బండి రమేష్ పిలుపు**




**నేలకొండపల్లి, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు ప్రజానాట్యమండలి కళాకారుడు మారుతి రంగయ్య ఆశయసాధనకు ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సిపిఐ(ఎం) పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి మండలంలోని గువ్వలగూడెం గ్రామంలో మార్తి రంగయ్య 23వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు గ్రామానికి చెందిన అమరవీరులు రాచకొండ రామదాసు, మారుతి రామసంఘం, షేక్ రంజాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ మండల నాయకులు మారుతి కొండలరావు అధ్యక్షతన జరిగిన సభలో బండి రమేష్ మాట్లాడుతూ రంగయ్య తన చిన్నతనం నుండే ప్రజానాట్యమండలి కళా రంగం పట్ల ఆకర్షితుడై తన గళం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలను ప్రజా సమస్యలపై చైతన్యవంతం చేశారన్నారు. కళ కళ కోసం కాదు ప్రజల కోసం అంటూ నినదీస్తూ నమ్మిన సిద్ధాంతం ఆశయం కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. సిపిఐ(ఎం) పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో పార్టీ అభివృద్ధికి నిబద్ధతతో పని చేశారన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులం పేరుతో, మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. దేశంలో అనేక మతాలు, కులాలు ఉంటూ ప్రతి ఒక్కరు సోదరభావంతో మతసామరస్యాన్ని ప్రతిబింబించేలా ఉన్న భారతదేశాన్ని ఒకే మతంగా, ఒకే పార్టీగా హిందూ దేశంగా మార్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు. దేశంలో ఆర్ఎస్ఎస్ ఆదేశాల మేరకు హిందూత్వ భావజాలాన్ని ప్రజల మీద బలవంతంగా రుద్దేందుకు పూనుకుందన్నారు. మనుధర్మ శాస్త్రాన్ని ప్రవేశపెట్టి ప్రజల మీద ప్రయోగించి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను బానిసలుగా మార్చేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. మూడోసారి బిజెపి అధికారం చేపడితే దేశంలో ప్రజలు స్వేచ్ఛగా బ్రతికే పరిస్థితి ఉండదన్నారు. బిజెపి దాని అనుబంధ ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్న అసమర్ధ విధానాలను, హిందుత్వ భావజాలాన్ని ప్రజలంతా ముక్తకంఠంతో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండల కార్యదర్శులు నంద్రా ప్రసాద్, కెవి రామిరెడ్డి, డేగల వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు నూతలపాటి అప్పారావు, శాఖ కార్యదర్శి మారుతి సూర్యనారాయణ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సదానందం, నామా లక్ష్మీనారాయణ, నందిగామ కృష్ణ, వేగినాటి వెంకటేశ్వర్లు, రవి, గాదె వెంకటేశ్వరరావు, గ్రామ నాయకులు గుడిపల్లి నవీన్, బోనగిరి గోపి, షేక్ నాగులుమీరా తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో అయోధ్య రామరథం శోభాయాత్ర

**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** మండల కేంద్రంలో గడపగడపకు రాముని దర్శన భాగ్యం కల్పించేలా అయోధ్య రామరథం శోభ యాత్ర ఏకల అభియాన్ శ్రీహరి సత్సంగ సమితి వారిచే నిర్వహించారు, గ్రామీణ ప్రాంత ప్రజలు అయోధ్య వెళ్లి రాముని దర్శనం చేసుకోలేరు కనుక గ్రామీణ పురవీధుల్లో రాముని దర్శన భాగ్యం కల్పించడంకై ఈ యాత్ర ప్రారంభించారు, ఖమ్మం భద్రాద్రి జిల్లాలలో ఆళ్లపల్లి మండలంలో మొదటిసారిగా ఈ శోభ యాత్ర నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిలుగా ఆళ్లపల్లి ఎస్సై రతీష్ , కాషాయం ధ్వజంతో కార్యక్రమాన్ని మొదలుపెట్టారు, వీధి వీధి శ్రీరామ నామ జపంతో మారుమోగేల ఈ శోభయాత్ర నిర్వహించారు, కార్యక్రమంలో గౌరిశెట్టి శ్రీనివాసరావు , అబ్బు నాగేశ్వరరావు , నా రెడ్ల వెంకన్న , సిరినమల శ్రీనివాసరావు , రజనీకాంత్ , నరెడ్ల రాంబాబు , కృష్ణార్జున , సతీష్, సురేష్, మహేష్, సంపత్,నరేష్, సర్వేష్, తిరుమలేష్, వజ్రం, గుండెబోయిన రామకృష్ణ పాల్గొన్నారు.



# సివిల్ సర్వీసెస్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు






**ఖమ్మం, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం నందు ఎన్. ఎస్.ఎస్ మరియు ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు సివిల్ సర్వీసెస్ గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు కావలసినది మార్కులు కాదు లక్ష్యం ముఖ్యం, విషయం మీద పరిజ్ఞానం అవసరం అన్నారు. ప్రిన్సిపల్ డా. జి పద్మావతి మాట్లాడుతూ హై ప్రొఫైల్ ఉన్న కాలేజీలు కాదు అందరికీ అందుబాటులో ఉంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే ఆసక్తి కలిగి ఉంటారని ఉద్దేశ్యంతో మన కాలేజీని ఎంచుకొని అవగాహన కల్పించే అవకాశం మనకు అందించారు. ఈ అదృష్టాన్ని అందిపుచ్చుకుని ఈ సదస్సుకు సార్థకత కల్పించాలని సూచించారు. శ్రీమోహన్ రావు, పబ్లిక్ యాడ్ ప్రొఫెసర్ యోజన సురక్ష ఆర్టికల్ సంపాదకులు, విద్యాసాగర్ రెడ్డి ఇండస్ట్రియలిస్ట్, శ్రీ సుధీర్ మోటివేటర్ పర్సనాలిటీ డెవలప్మెంట్, వైస్ ప్రిన్సిపల్ శ్రీ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఇందిర, డా.విద్యా ప్రవీణ, పద్మావతి, చరిత్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ రామ కుమారస్వామి, డా. మార్జియానా పాల్గొన్నారు.

# గర్భిణీలకు ఘనంగా శ్రీమంతం వేడుకలు

**ములకలపల్లి, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** అంగన్వాడీ కేంద్రాల్లో సీమంతం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలో ని రాజుపేట అంగన్వాడీ కేంద్రాల్లో సూపర్ వైజర్ సామ్రాజ్యం ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. అంగన్వాడీ సెంటర్ల పరిధిలో ఉన్న గర్భిణీ లను గుర్తించి వారికి సీమంతం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ లు, బాలింతలు ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారం ప్రతి రోజు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం లో జీరో నుంచి 5 ఏళ్ల లోపు పిల్లలకు ఫ్రీ స్కూల్ ఎడ్యుకేషన్, పౌష్టికాహారం అందజేస్తున్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్.బి. ఐ.టి.లో ముగిసిన నెహ్రూ యువకేంద్ర మూడు రోజుల శిక్షణ



**ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 25(మనం న్యూస్) :** ఎస్.బి. ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల లో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువత నాయకత్వ లక్షణాలు, కమ్యూనిటీ డెవలప్ మెంట్ అనే అంశం పై గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం శనివారం ముగిసింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి మీనాక్షి హాజరై మాట్లాడారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చు కొనేందుకు ప్రతీ విషయాన్ని కూలంకుషంగా చూడాలన్నారు. ముఖంపై చిరునవ్వు తో జీవనం సాగించాలని సూచించారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు మొదట తల్లిదండ్రులు తరువాత గురువు నాయకులవుతారని తెలిపారు. సమాజంలో కొంతమంది ని స్ఫూర్తి గా తీసుకుని జీవితం సాగించాలని అనిపిస్తూాదని ఎస్.బి. ఐ.టి. విద్యార్థులు అలా తయారు కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు అభివృద్ధి చెందేందుకు యాజమాన్యం పలు రకాల శిక్షణ లు ఇస్తున్నట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అతిదులతో కలసి శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ నెహ్రూ యువ కేంద్రం అధికారి భాను చందర్, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రీ, ప్రిన్సిపాల్ డా.జి.రాజ్ కుమార్ ఎకడమిక్ డైరెక్టర్లు డా. ఎ.వి.వి. శివ ప్రసాద్,జి.ప్రవీణ్ కుమార్,డా.జి.సుభాష్ చందర్,డా. జె.రవీంద్ర బాబు,అధ్యాపకులు డా.బి.రవికుమార్, ఎ. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.....




# మాదిగ ఐక్య వేదిక నూతన మండల కమిటీ ఎన్నిక





**మణుగూరు, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** పినపాక నియోజకవర్గ మాదిగ ఐక్య వేదిక ఆధ్వర్యంలో మాదిగల మనుగడక కొరకు రాజకీయ, సంఘాల పరంగా సమాజంలో ఉన్న మాదిగలు కలిసికట్టుగా నియోజకవర్గంలో తమ ఉనికిని చాటే విధంగా ఐక్యవేదిక మణుగూరు మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా గంగారపు రమేష్, కార్యదర్శి బోయిళ్ళ రాజు,ఉపాధ్యక్షుడు పొడుతూరి రాములు, చుక్కా శంకర్ సహాయ కార్యదర్శి తేగటి చిరంజీవి,సహాయ కార్యదర్శి పొడుతూరి రాము, కోశాధికారి పడిదల సురేష్,ప్రచార కార్యదర్శి వరికిల్ల కృష్ణ,కమిటీ సభ్యులుగా కన్నెగంటి వేణు,రావులపల్లి వెంకట్,బోయిళ్ళ సత్యం,నూదిపోగు లక్ష్మణ్ రావు,రామనర్సయ్య,కొప్పుల మల్లేష్,పడిదల సతీష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మణుగూరు మండల నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గంగారపు రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలను తనకు అప్పగించినందుకు పినపాక నియోజకవర్గం ఐక్యవేదిక అధ్యక్షులు రావులపల్లి రామ్మూర్తి కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ మాదిగల మనుగడకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

# ఇనుగుర్తి అభివృద్ధిని వేగవంతం చేస్తాం : కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, ఫిబ్రవరి 25 (మనం ప్రతినిధి):** మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం మండలం నుండి ప్రత్యేక మండలం గా ఏర్పడిన ఇనుగుర్తి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.శనివారం ఐడిఓసి భవనం లోని కలెక్టర్ ఛాంబర్ లో పార్లమెంటు సభ్యులు( రాజ్యసభ) వద్దిరాజు రవిచంద్ర జిల్లా కలెక్టర్ శశాంకతో సమావేశమయ్యారు ముందుగా జిల్లా కలెక్టర్ శశాంక మర్యాదపూర్వకంగా పూల మొక్కను పార్లమెంటు సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కు అందిస్తూ స్వాగతం పలికారు.అనంతరం నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండల అభివృద్ధిపై కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులతో సమావేశమై పార్లమెంట్ సభ్యులు రవిచంద్ర సమగ్రంగా సమీక్షించారు.ముందుగా పార్లమెంట్ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఇనుగుర్తి మండల పరిస్థితులను విపులంగా వివరిస్తూ 35 సంవత్సరాల చరిత్ర ఉన్న ఇనుగుర్తి మండల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. 14 గ్రామపంచాయతీ లతో ఐదు రెవెన్యూ గ్రామాల గల ఇనుగుర్తి మండలాన్ని సమూలంగా అభివృద్ధి పరచాల్సిన అవసరం ఉందన్నారు. మండల అభివృద్ధి కార్యాలయానికి పోలీస్ స్టేషన్ కు స్థలాన్ని కేటాయిస్తామని భవన నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించాల్సిందిగా కలెక్టర్ ను కోరారు. ఇనుగుర్తి మండలాన్ని మోడల్గా తీర్చిదిద్దేందుకు పాఠశాల అభివృద్ధి పనులు పై దృష్టి పెట్టానని అదేవిధంగా ఆ గ్రామంలో పురాతనమైన శివాలయాన్ని సొంత నిధులతో పునర్నిర్మిస్తానన్నారు.ఇనుగుర్తి మండలం పూర్తిగా వెనుకబడిన ప్రాంతంగా ఉందని విద్యా వైద్య సౌకర్యాలు కొరత ఉన్నాయని 23 91 మంది విద్యార్థినీ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని అందుకనే పాఠశాలను మోడల్ స్కూల్ గా నిర్మాణం చేపట్టనున్నామని కళాశాలకు అప్గ్రేడ్ ప్రతిపాదనలు తోపాటు మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మించ తలపెట్టామని అధికారులు సహకరించి ఈ రెండింటికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇనుగుర్తి పాఠశాలలో 8 , 9 తరగతులు చదివే విద్యార్థినులకు సైకిల్స్ అంద చేయగలిగితే సకాలంలో పాఠశాలకు చేరుకునే అవకాశం ఉందన్నారు.అలాగే పదవ తరగతి పరీక్షలకు



సిద్ధమవుతున్న విద్యార్థులకు అల్పాహారంకై సహకారం అందజేయాలన్నారు. ఇనుగుర్తి పాఠశాలను మోడల్ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు లే అవుట్ ను త్వరలోనే అందిస్తామన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద పాఠశాలల అభివృద్ధి పనులు చేపడతామన్నారుమైనార్టీ సంక్షేమం ద్వారా శాఖ నిధులతో గురుకులం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం కు ప్రహరీ నిర్మాణం కు చర్యలు తీసుకుంటామని సబ్ సెంటర్ ను ఇనుగుర్తి హాబిడేషన్లో ఏర్పాటు చేస్తామన్నారు. 108 వాహనం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. పీహెచ్సీ లలో మహిళా డాక్టర్ల నియామకానికి చర్యలు తీసుకుంటామన్నారు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మిడిల్ పోల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేస్తామన్నారు.అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారురహదారులు డ్రైన్స్ నిర్మాణాలు త్వరలో చేపడతామన్నారు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో డ్రైనేజీ పైప్ లైన్ కు సత్వరమే చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ డేవిడ్ డిఆర్డిఏ పిడి సన్యాసయ్య డిపిఓ దన్ సింగ్ మహిళా సంక్షేమ అధికారిని నర్మదా పంచాయతీ రాజ్ అధికారి సురేష్ వైద్యాధికారి హరీష్ రాజు సి పి ఓ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# కందికొండలో అంతర్గత సి సి రోడ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవం

**కురవి, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత గౌరవ శాసనసభ్యులు డి ఎస్ రెడ్యానాయక్ నిర్విరామ కృషి తోనేజీవనదిలా అభివృద్ధి ఫలాలు.నేడు కురవి మండలం కందికొండ గ్రామంలో అంతర్గత సి సి రోడ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవం లో బిఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి ఎమ్మెల్యే సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ ద్వార మంజూరైనా ఐదు లక్షల రూపాయల సిసి రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఒడ్దూరి పద్మ, పార్టీ అధ్యక్షులు కొల్లూరి సురేష్,సొసైటీ నెంబర్ బండి మాధవయ్య , ఉప సర్పంచ్ లలిత చందులాల్, వార్డు నెంబర్ జానీ ఫాతిమా ,హరికిషన్, సమన్వయ కమిటీ అధ్యక్షులు వడ్దూరి మహేష్, మాజీ సర్పంచ్




హేమలత, కొప్పుల వెంకటేశ్వర్లు,, మెట్టు ఉప్పలయ్య, అమీర్, బాబురావు, కొర్ని నరేష్, లాలంబి, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కారుని ఢీ కొట్టిన ట్రాక్టర్

## – త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

**కురవి, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** కురవి మండల కేంద్రంలోని పాత ఎస్సీ కాలనీ చర్చి దగ్గరలో ఉన్న మూల మడత టర్నింగ్ లో మొగిలిచర్ల నుండి వస్తున్న కారు గాంధీ బజార్ నుండి మొగిలిచర్ల కు వెళ్తున్న ట్రాక్టర్ ఢీకొనగా కారులో ఉన్న ఫ్యామిలీకి ఎలాంటి ప్రమాదం జరగలేదు కానీ కారు వెనక భాగం మొత్తం డ్యామేజ్ కావడం జరిగింది. కారులో ఉన్న ఫ్యామిలీ పెను ప్రమాదం నుండి బయటపడ్డారు.కురవి మండల కేంద్రంలోని నెంబర్ ప్లేట్లు లేకుండా ట్రాక్టర్లు లైసెన్స్ లేని డ్రైవర్లు అతి వేగంతో నడపడం పట్ల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. టర్నింగ్ ప్రాంతంలోని స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని మండల అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు.ఇప్పటికైనా పోలీసు వారు మండల రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యం వీడి వెంటనే స్పందించి నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లు అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక దందాపై వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు





ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అతివేగానికి స్కూల్ విద్యార్థులు టూవీలర్లు వారికి పెను ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని ఇప్పటికైనా అధికారులు తొందరగా స్పందించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# మనం మహబూబాబాద్

# ''మనం'' కథనానికి స్పందన

## – చీటికీ మాటికి పగులుతున్న మిషన్ భగీరథ పైపులైన్ ఇళ్లలోకి చేరుతున్న నీటితో ప్రజల ఇక్కట్లు అన్న కథనంపై స్పందన

**గార్ల, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** గార్ల మండల కేంద్రములోని బాలుర ఎస్సీ హాస్టల్ ప్రక్కన గల మిషన్ భగీరథ పైపులైన్ చీటికీ మాటికి పగులుతుండటంతో ఈ నెల 22న ''మనం దినపత్రిక'' లో చీటికీ మాటికి పగులుతున్న మిషన్ భగీరథ పైపులైన్ ఇల్లలోకి చేరుతున్న నీటితో ప్రజల ఇక్కట్లు అన్న కథనం ప్రచూరితం కావడంతో స్పందించిన మిషన్ భగీరథ అధికారులు శనివారం యుద్దప్రాతిపధికన జేసిబితో లోతుతోమి పైపులైన్ వేసి పైన కాంక్రీటు చేసి మళ్ళీ పైపులైన్ పగలకుండ తగు జాగ్రత్తలు తీసుకున్నారు. దీనితో చుట్టుప్రక్కల ప్రజల కష్టాలు తీరడంతో ఆనందం వ్యక్తం చేశారు.





# గంగపుత్ర రాష్ట్ర అధ్యక్షుడు మల్లయ్య మరణం గంగపుత్ర జాతికి తీరని లోటు

## – మహబూబాబాద్ జాగృతి జిల్లా అధ్యక్షులు,న్యాయవాది సింగరపు శ్రీకర్

**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** తెలంగాణా గంగపుత్ర రాష్ట్ర అధ్యక్షుడు ఏ. ఎల్. మల్లయ్య గుండెపోటుతో మరణించడంతో మహబూబాబాద్ జాగృతి జిల్లా అధ్యక్షులు,న్యాయవాది సింగరపు శ్రీకర్ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు మరణం గంగపుత్ర జాతికి తీరని లోటు అని జాతికి చేసిన సేవలు మరవలేనివని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు.ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్,గంగపుత్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# మురళి పార్థివదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సురేష్

**పెద్దవంగర, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన గరిగంటి మురళి అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ పూలమాలవేసి, నివాళులర్పించారు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, స్థానిక ఎంపిటీసీ మెట్టు సౌజన్య నగేష్, మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, కనుకుంట్ల నరేష్, మండల యూత్ అధ్యక్షులు బీసు హరికృష్ణ గౌడ్, ఉప్పల్ బ్లాక్ మెంబర్ యాసారపు కృష్ణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీను, ఉపాధ్యక్షులు సంతోష్, యూత్ నాయకులు వల్లపు హరీష్, యాసారపు రవి పాల్గొన్నారు.

# హరితహారం లక్ష్యాలు సాధించేందుకు ప్రణాళిక అవసరం...

## – కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, ఫిబ్రవరి 25 (మనం ప్రతినిధి):**హరితహారం లక్ష్యాలు సాధించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు.శనివారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో 9వ విడత హరితహార లక్ష్యాల సాధింపుకు సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తొమ్మిదవ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా ముందస్తుగా పక్క ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.ప్రస్తుత సంవత్సరం 49 లక్షలతో లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలియజేస్తూ అందుకు తగినట్లుగా జిల్లాలోని 461 గ్రామపంచాయతీలలో ఉన్న నర్సరీలలో మొక్కల పెంపకం జరగా లన్నారు.ఇళ్లల్లో పంపిణీ చేసే పండ్ల మొక్కలు వాటి రకాలు అదేవిధంగా అవెన్యూ ప్లాంటేషన్ లో ఎత్తుగా పెరిగే మొక్కల రకాలు గ్రామపంచాయతీ స్థాయిలోని ప్రభుత్వ భవనాల్లో నీడనిచ్చే అందమైన పూల మొక్కలు నీటి వసతి లేని ప్రాంతాలలో ఎదిగే రావి మర్రి చింత వంటి మొక్కల రకాలు పెంచేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. గతంలో నాటిన మొక్కలను పరిరక్షించుకునేందుకు ట్యాంకర్లతో నీళ్లు పోయించే విధానాన్ని అధికారులు పర్యవేక్షించాలి అన్నారు అటవీ శాఖ అధికారి రవి కిరణ్ మాట్లాడుతూ జూలై ఆగస్టు మాసాలలో నాటే మొక్కల్లో 50 శాతం తేడా ఉంటుందన్నారు అటవీ శాఖ కూడా 10 నుంచి 11 లక్షల వరకు మొక్కలు పెంపకం చేపడుతున్నదని అందులో సుబాబుల్ యూకలిప్టస్ మొక్కలు ఉంటాయన్నారు.మండల స్థాయిలో ఏర్పాటు చేసే శిక్ష కార్యక్రమాలలో అధ్వి శాఖ సిబ్బంది కూడా పాల్గొని మొక్కల పెంపకంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ పింకేష్ కుమార్ జడ్పీ సీఈఓ రమాదేవి డిఆర్డిఏ పిడి సన్యాసయ్య జిల్లా అధికారులు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# తూటాలకు ఎదురొడ్డి నిలిచిన ఉదమ కెరటం



**కురవి, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** కురవి మండల కేంద్రంలోని రాజోలు గ్రామానికి చెందిన ముఖ్య శోభన్ బాబు తెలంగాణ ఉద్యమ నేపథ్యలో ఎంతో చురుగ్గా పాల్గొన్నారు మహబూబాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా భూక్యా. శోభన్ బాబుకు అభినందనలు. తెలుపుతూ తోట. లాలయ్య, బి.ఆర్.ఎస్ కురవి మండల అధ్యక్షుడు. ఎంపీపీ పద్మ రవి నాయక్ తదితరులు అభినందించారు

# ముందు జాగ్రత్తతోనే అప్రమత్తం

## – సీసీఎస్ సీఐ గంద్రాతి మోహన్



**మరిపెడ, ఫిబ్రవరి 25 (మనం న్యూస్):** విద్యార్థులు, వారి తల్లి దండ్రులు, పాఠశాల యాజమాన్యం ముందు జాగ్రతలు వహిస్తే ఎలాంటి ఘటనలకు చోటుండదని, ఉపాధ్యాయులతో పాటుగా తల్లిదండ్రులు కూడా అనునిత్యం పిల్లల కదలికలను గమనిస్తూ ఉండాలని సీసీఎస్ సీఐ గంద్రాతి మోహన్ సూచించారు. శనివారం ఆయన మహబూబాబాద్ ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం మరిపెడ మండల కేంద్రంలోని సెయింట్ అగస్టియన్ పాఠశాలలో 600 మంది విద్యార్థిని విద్యార్థులకు చట్టాలు, మానవ మోసాలు, మానవ అక్రమ రవాణా, విద్యార్థినుల ఆత్మ సంరక్షణ, సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్, ఫోక్సో చట్టాల గురించి అవగాహన కల్పించారు. ప్రధానంగా విద్యార్థినులు తమ పట్ల ఎదుటి వారి ప్రవర్తను గుర్తించి సరియైన మార్గంలో ఉంటేనే మాట్లాడాలని, లేని పక్షంలో వారికి దూరంగా ఉండాలన్నారు. ఎవరైన అనుచిత మాటలు మాట్లాడినా పరిచయం లేకున్నా వచ్చి పదే పదే మాట్లాడాలని చూసినా వెంటనే ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. సమాజంలో ఎవరైన మహిళలను, విద్యార్థినులను ఇబ్బంది పెడితే వెంటనే పోలీసులను, షీటీంలను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రోజిన్, షీ టీం ఏఎస్ఐ ఆనంద్, కానిస్టేబుల్ అరుణ, రమేష్, ఏహెచ్టీయూ కానిస్టేబుల్ ఊర్మిళ, భరోసా టీం జ్యోత్స్న, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కార్యదర్శుల వేతన వెతలు

## – రెండు నెలలైనా అందని జీతభత్యాలు – భారంగా కుటుంబ పోషణ – అప్పుల పాలవుతున్నామని ఆవేదన



**మరిపెడ, ఫిబ్రవరి 25 (మనం న్యూస్):** గత రెండు నెలల నుంచి వేతనాలు రాక అలమటిస్తున్న చిరు ఉద్యోగులకు వేతనాలు చెల్లించండి సీఎం చంద్ర ప్రభు అంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని పంచాయతీ కార్యదర్శులు వేడుకుంటున్నారు. జీతాలు రాక పోవటంతో మహబూబాబాద్ జిల్లా పంచాయతీరాజ్ శాఖ పరిధిలో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మనోవేదన వర్ణాతీతం. వేతనాలు రాక వేతన జీవుల ఆవేదన అంతా ఇంతా కాదు. జిల్లాలో 16 మండలాల పరిధిలోని 461 గ్రామపంచాయతీలు ఉండగా అందులో 350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీల అభివృద్ధిలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కీలక భూమిక పోషించారు. అనునిత్యం రాజకీయ నాయకులు, అధికారులు, గ్రామ ప్రజల మధ్య ఒత్తిడి లకు తలోగ్గకుండా సమన్వయంతో పనిచేస్తు ముందుకు సాగుతున్న జెపిఎస్ కార్యదర్శులు ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారు. మరిపెడ మండలంలోని 44 గ్రామపంచాయతీలు ఉండగా ఇందులో సుమారు 34 మంది పనిచేస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం నెలనెలా ఇస్తున్న వేతనాలు ఇవ్వకుండా సాంకేతిక కారణాల పేరుతో గత రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ ఆర్థికంగా భారం అవుతుందని కొందరు పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచుతున్న నిత్యవసరాల ధరల తో చాలీచాలని వేతనాలతో జీవన విధానం నత్తనడకన కొనసాగుతుందని పలువురు జేపిఎస్ కార్యదర్శులు పేర్కొన్నారు. అంతేగాక నెలవారీగా ఇంటి కిరాయిలు, వాహనాల ఈఎంఐలు, పిల్లల స్కూలు ఫీజులు చెల్లించడంలో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. మానసిక ఆవేదనతో అనారోగ్యానికి గురవుతున్న పరిస్థితి నెలకొందన్నారు. ఎంత పని చేసిన 'మేకతోక బిస్తడేస అన్న చందంగా తమ వేతనాలు ఉన్నాయని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమకు రావలసిన వేతనాలను త్వరిత గతిన చెల్లించాలని ప్రతినెల ఒకటో తేదీన తమ ఖాతాలో జీతాలు వేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఇదే విషయంపై సంబంధిత జిల్లా అధికారులకు ఫోన్ చేయగా అధికారులు ఫోన్ కు అందుబాటులో లేనట్లు తెలిసింది. ఏదేమైనా చిరు ఉద్యోగులుగా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు నెలనెల వేతనాలు అందించాలని పలువురు రాజకీయ విశ్లేషకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# బాధిత కుటుంబాలకు మునిసిపల్ చైర్మన్ పరామర్శ



**మరిపెడ, ఫిబ్రవరి 25 (మనం న్యూస్):** ఇటీవల కాలంలో మునిసిపాలిటీ పరిధిలో అనారోగ్య కారణాలతో, ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలను శనివారం మరిపెడ మునిసిపాలిటీ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి నాయక్ పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను అడిగి వివరాలు తెలుసుకుని ఓదార్చారు. ఆమె వెంట వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఉప్పల నాగేశ్వరరావు, కౌన్సిలర్లు బానోత్ శ్రీను, లలిత వెంకటేశ్వర్లు, ప్రవంతి భద్రయ్య, పానుగోతు సుజాత వెంకన్న, బానోత్ కిషన్, ఎడెల్లి పరశురాములు, హతిరం, బయ్యా బిక్షం, విసారపు ప్రగతి శ్రీపాల్రెడ్డి, కౌన్సిల్ గణేష్, ఉపేంద్ర లింగమూర్తి, ఊరుగొండ శ్రీనివాస్, బోడ పద్మ కోటేష్, కోఆప్షన్ సభ్యులు శ్రీలత లక్ష్మీనారాయణ, షేక్ ఖైరున్ హుసేన్, మక్సుద్ బీఆర్ఎస్ నాయకులు ఎల్ వెంకన్న, కేలోత్ వస్రం, బోడ రాందాస్, లతీఫ్, బోడ రెడ్డి, తదితరులున్నారు.

# ఘనంగా సిరి చైతన్య జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు





**ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 25(మనం న్యూస్) :** త్రీ టౌన్ గుట్టల బజార్ లో గల సిరి చైతన్య జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ సోమయ్య అధ్యక్షతన ఘనంగా జరిగాయి . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కొండపల్లి శ్రీరామ్ , జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి , త్రీ టౌన్ ఇఐ సర్వయ్య , కళాశాల చైర్మన్ కొప్పునరేష్ కుమార్ , వైస్ ప్రిన్సిపాల్ నరసింహరావు , డైరెక్టర్ కుటుంబరావు లు పాల్గొని మాట్లాడారు . జీవితంలో అతి కీలకమైన దశ విద్యార్థి దశ .ఏ నిర్ణయం అయినా విద్యార్థి దశ నుండి ప్రారంభం అవుతుందని , చిన్ననాటి నుండి విద్యతో పాటు క్రీడల్లో కూడా మక్కువ చూపించాలని , ప్రతి విద్యార్థి బాధ్యతగా చదివి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతి తేవాలని ఆకాంక్షించారు. డబ్బు శాశ్వతము కాదని , మనం నేర్చుకున్న విద్య సంస్కరణ శాశ్వతమన్నారు . విద్యార్థులు అధిక సెల్ ఫోను మరియు ఇతర విషయాల మీద దృష్టి తగ్గించి చదువు మీద పెట్టాలని అలాగే మత్తు పదార్థాలకు అలవాటు పడద్దని కోరారు . విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి . వచ్చిన అతిథుల చేతుల మీదుగా మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మెడల్స్ ను అందజేయించారు . ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఽ రవీందర్ , వ.శ్రీనివాస్ , రామారావు , మధు తదితరులు పాల్గొన్నారు .

# ప్రధాన రోడ్లలో ఫ్లెక్సీలు నిషేధించాలి

**తొర్రూరు, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** తొర్రూరు మున్సిపల్ కేంద్రంలోని, ప్రధాన రోడ్ల వెంబడి,, రోడ్డు మధ్య మార్గంలో ఏర్పాటు చేసిన డివైడర్లకు, చాలామంది, తొర్రూరు డివిజన్ కు చెందిన వ్యక్తులు, ఎవరి ఇంట్లో అయినా, ముసలి వాళ్ళో, యవనస్తులు, కానీ మరి, ఎవరైనా చనిపోతే, వారికి సంబంధించిన, శ్రద్ధాంజలి ఫ్లెక్సీలను, డివైడర్లకు, అంటిస్తున్నారు, అలా అంటించడం వల్ల, ప్రధాన రోడ్ల వెంబడి ప్రయాణించే ప్రయాణికులు, కొన్ని కొన్ని సందర్భాలలో, ఆ ఫ్లెక్సీలను చూసి, ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉంది కాబట్టి, ఇలాంటి, ఫ్లెక్సీలను, ప్రధాన రోడ్ల వెంబడి లేదా డివైడర్లకు అంటించకుండా, ఏ వార్డులో చనిపోతే అవార్డులో మాత్రమే ఫ్లెక్సీలు పెట్టేందుకు మునిసిపాలిటీ సర్కులర్లను అవార్డు కౌన్సిలర్లకు, జారీ చేయాలని, ప్రజలు కోరుకుంటున్నారు, అంతేకాకుండా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, లేదా మన తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని, మునిసిపాలిటీ శాఖ వారు, కొన్ని లక్షలు, ఖర్చుచేసి, ఏర్పాటుచేసిన ఈ డివైడర్లకు, ఇలాంటి ఫ్లెక్సీలను పెట్టడం చాలా బాధాకరం అని, అంతేకాకుండా, బస్టాండ్ ప్రాంతంలో ఉన్నటువంటి జ్యోతిరావు పూలే విగ్రహానికి, పాల కేంద్రం వద్ద ఉన్నటువంటి జగ్జీవన్ రావు ,, మహాత్మా గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, వంటి మహోన్నతుల, విగ్రహాలకు, ఈ ఫ్లెక్సీలను అంటించడం చాలా బాధాకరంగా ఉందని ప్రజలు వారి ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు, ప్రముఖులు ఎవరైతే ఉన్నారో, వారి జయంతులు వర్ధంతిలు, సంబరంగా జరుపుకునేలా, ఈ విగ్రహాలన్నిటికీ, రేలింగులను, ఏర్పాటు చేయించి, ఎవరైతే, ఈ విషయం పట్ల, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారు, వారిని కఠినంగా శిక్షించాలని ప్రజలు, కోరుకుంటున్నారు.